PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 29.03.2013, శుక్రవారం

సంపుటి : 32 సంచిక : 43

పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)




Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి


www.lawyerteluguweekly.com



# అసలు చెరసాలలో... ఆత్మ జలాసాలలో...!







**ఆయన ప్రవర్తనలో పలుకోణాలే కాదు, ఆయన పేరులో కూడా బహు నామాలున్నాయి. అందరూ కె.వి.పి.గా పిలిచే కె.వి.పి.రామచంద్రరావు పూర్తిపేరు కోటగిరి వెంకట ప్రభాకర రామచంద్రరావు. ఇంటి పేరు కోటగిరిని వదిలేస్తే ఆయన పేరులో వెంకట్, ప్రభాకర్, రామ, చంద్ర వంటి నాలుగు పేర్లు మనకు స్ఫురిస్తాయి. ఈయనో విచిత్రమైన మనిషి, ఎవరికీ అర్థంకాడు, ఎవరినీ అర్థం చేసుకోలేడు. తానెవరినీ నమ్మడు తననెవ్వరూ నమ్మేలా ప్రవర్తించడు. డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డికి ఆయన నీడలాంటివాడు, వై.యస్. శరీరమైతే కె.వి.పి. ఆత్మ. వై.యస్. ఆదేశిస్తే కె.వి.పి అమలుచేసేవాడు.**

కె.వి.పి వై.యస్ అండతో, ఆయన ఛరిష్మాతో పెరిగిన వాడే తప్ప జనం మనసెరిగిన వాడుకాడు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్‌పార్టీలో వుంటూ రాజ్యసభ సభ్యుడిగా సోనియమ్మ భజన చేస్తూ వై.యస్. కుటుంబాన్ని ఢిల్లీ పెద్దలు పెడుతున్న చిత్రహింసలని చూస్తూ సిబిఐ పిలిచినప్పుడల్లా దర్యాప్తుకు సహకరిస్తున్నానంటూ బహిరంగంగా తన జాణతనాన్ని బయటపెడుతున్నాడు.

రాజశేఖరరెడ్డి అనే వ్యక్తి చేరదీయకపోతే ఒకటి ప్రక్కన సున్నా లాంటివాడు రామచంద్రరావు. కేవలం వై.యస్. ప్రాణమిత్రుడిగా తన స్థాయితో పాటు స్థోమతను కూడా పెంచుకుని నేడు వేలకోట్లకు పడగలెత్తాడు. గల్లీ స్థాయి నుండి, ఢిల్లీస్థాయికి తన పలుకుబడిని పెంచుకోవడమే కాకుండా భారతదేశంలోని పలు రాష్ట్రాలతో పాటు దుబాయ్‌లో సైతం తన వ్యాపారసామ్రాజ్యాన్ని (మిగతా 2వ పేజీలో)










# చీకటి రాజ్యం!

స్వర్గీయ నందమూరి తారకరామారావు హయాంలో 'రామరాజ్యం' అనే పేరు ఎక్కువగా వినపడుతుండేది. దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి 'ఇందిరమ్మరాజ్యం' తెస్తానని తరచూ చెప్తుండేవాడు. కాని గతంలో ముఖ్యమంత్రులెవ్వరూ 'చీకటిరాజ్యం' తెస్తామని చెప్పలేదు. కాని ఆ పని ఇప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేస్తున్నారు.

రామరాజ్యం, ఇందిరమ్మరాజ్యంలు పోయి రాష్ట్రంలో ఇప్పుడు 'చీకటిరాజ్యం' వచ్చేటట్లుంది. రాష్ట్రం పెను విద్యుత్‌సంక్షోభంలో పడబోతుంది. దారుణంగా పడిపోతున్న విద్యుత్ ఉత్పాదన, పెరుగుతున్న వినియోగం వెరసి ప్రజలకు చీకటి కష్టాలను మిగల్చనున్నాయి. ఓ పక్క విపరీతంగా విద్యుత్‌కోతలు, మరోపక్క పెరిగిన కరెంట్‌ఛార్జీలు, సర్‌ఛార్జీల వాతలు ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. రాష్ట్రంలో కరెంట్ సంక్షోభం తారాస్థాయికి చేరింది. వేసవిలో కరెంట్ కోతలను (మిగతా 5వ పేజీలో)

# ఇవి ఖాయం

## ✔ వై.యస్.ఆర్.కాంగ్రెస్‌కి జిల్లాలో అభ్యర్థులు రెడీ'



అనుకున్నదే జరిగింది. పైరవీలు పని చేయలేదు... ఒత్తిళ్లను లెక్క పెట్టలేదు... పార్టీలో గుత్తాధిపత్యానికి, వ్యక్తుల ఆధిపత్యానికి తావు లేదు. పార్టీలో రెండో అధికారశక్తి లేదు. కర్త, కర్మ, క్రియ అంతా ఒక్కడే... అతనే వై.యస్.జగన్మోహన్‌రెడ్డి.

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఎటువంటి ఆధిపత్య పోకడలు పని చేయబోవని తేటతెల్లమైంది. జిల్లాలోని 10అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 9అసెంబ్లీ నియోజకవర్గాలకు ముఖ్యసమన్వయకర్తల రూపంలో అభ్యర్థులను ఖరారు చేసారు. రేపటి ఎన్నికలలో ఖచ్చితంగా వీళ్ళే అభ్యర్థులు, మరో మార్పుకు దాదాపు అవకాశం వుండదు. సమర్థవంతుడైన నాయకుడు పాతాళంలో వున్నా తన పనితనం చూపిస్తాడు. అలాగే జగన్ జైలులో వున్నా రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తల పేరుతో అభ్యర్థులను ఖరారు చేస్తూ అటు అధికారపక్షానికి ఇటు ప్రధాన ప్రతిపక్షానికి సవాల్ విసిరాడు.

జిల్లాలో ఒక్క సూళ్ళూరు పేట నియోజకవర్గానికి మినహా మిగిలిన నియోజకవర్గాలన్నింటికీ ముఖ్య సమన్వయకర్తలను ప్రకటించారు. ఇంతకుముందే నెల్లూరు లోక్‌సభకు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరికి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోవూరుకు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, గూడూరుకు పాశం సునీల్‌కుమార్, డాక్టర్ బాలచెన్నయ్య, సర్వేపల్లికి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలను నియమించడం జరిగింది. (మిగతా 5వ పేజీలో)



END OF SEASON SALE

FLAT 25% Off
శారీస్, గాగ్రాస్, సల్వార్స్, డ్రస్ మెటీరియల్స్ లపై

FLAT 20% Off
లేడీస్ వెస్ట్రన్ వేర్, మెన్స్ వేర్ లపై

కళానికేతన్
షాపింగ్ మాల్
ట్రంక్ రోడ్, గాంధీనగర్, నెల్లూరు. ఫోన్ 2316677

# ఆత్మ జల్పాలలో...!

(మొదటిపేజీ తరువాయి)

విస్తరింపజేశాడు. వై.యస్. మరణించడానికి కొద్ది నెలల ముందు నుండే అధికార హోదాలో జరిగే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ కేవలం సి.యం. సలహాదారుడిగా కాకుండా తనకంటూ ఒక గుర్తింపు రావాలనే ఆలోచనతోనే వై.యస్. రెండవసారి ముఖ్యమంత్రి అయిన తరువాత భద్రతామండలి ఛైర్మన్‌గా తనను తాను నియమించుకుని, పోలీసు వ్యవస్థను తన గుపిట్లో పెట్టుకునే విధంగా తన అనుంగ అనుచరురాలు సబితమ్మని హోంమినిష్టర్‌ను చేయించిన అపారమైన మేధస్సు కలిగిన వ్యక్తి కె.వి.పి. తన పరిధిలోనే పనిచేసే భద్రతా వ్యవస్థలో తనను ఆత్మగా భావించే తన ప్రాణమిత్రుడిని సైతం కాపాడుకోలేకపోయే స్థాయిలో భద్రతను కల్పించిన ఘనుడీయన.

ఎండనక, వాననక, రాత్రి పగలూ తేడాలేకుండా ప్రాణాలను సైతం పణంగాపెట్టి సుదీర్ఘ ప్రస్థానం ద్వారా ప్రజానాయకుడిగా ఎదిగిన డా॥వై.యస్.పాలనలో షాడో లీడర్‌గా తన పెత్తనాన్ని సాగించి అపార ధనవంతుడి అవతారమెత్తిన కెవిపి నేడు వై.యస్. కుటుంబానికి దూరంగా వుంటున్నాడు.

తన ప్రాణమిత్రుడి కొడుకు జగన్ బేడీలు తగిలించుకుని జైల్లో వుంటే తన కొడుకు సందీప్‌ని మాత్రం కె.వి.పి ఆడి కార్లలో తిప్పుతున్నాడు. తనను ఆత్మగా భావించిన రాజశేఖర్ కొడుకు యన్.బి.డబ్ల్యు(నాన్‌బెయిలబుల్ వారెంట్)లతో ఇబ్బందులు పడు తుంటే కె.వి.పి తన రెండవ కొడుకు పృధ్విని మాత్రం బి.యం.డబ్ల్యులో తిప్పుతున్నాడు. తనను ప్రాణంగా భావించిన తన బాల్యస్నేహితుడు కుమార్తె షర్మిల మండుటెండలో ప్రజల ఆశీస్సుల కోసం నడుస్తుంటే, తన ఉనికిని కాపాడుకోవడానికి, తనపై కేసులు రాకుండా వుండడానికి ఈయన ఢిల్లీ నేతల బూట్లు తుడుస్తున్నాడు.

వై.యస్.కుటుంబంతో గాంధీ కుటుంబానికి సయోధ్య కుదిర్చి తనను తాను కాపాడుకోవడమే కాకుండా మళ్ళీ జగన్ పాలనలో తన హవా కొనసాగించవచ్చనే కుటిల ఆలోచనలతో పావులు కదుపుతున్నాడు ఈ "క్యాప్టన్".

"వెన్నుపోటు" అన్న పదానికి రోల్‌మోడల్‌గా చంద్రబాబుని భావించే తెలుగు ప్రజలు ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న పరిణామాలతో చంద్రబాబు స్థానంలో కె.వి.పిని వూహించుకుంటున్నారు. పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడవడంకన్నా ప్రాణమిచ్చిన మిత్రుడిని పొడిచిన వెన్నుపోటే పెద్దదిగా భావిస్తున్నారు.

అటు వై.యస్.కుటుంబంలోనూ, ఇటు "రాజన్న" అభిమానులలోనూ చులకనై పోయినా కె.వి.పి మాత్రం తన పంథా మార్చుకోలేదు. పాత తరహాలోనే తన గాంభీ ర్యాన్ని ప్రదర్శిస్తూ తన చుట్టూవున్న భజనపరులకు వరాలిస్తూ తన ఉనికిని కొన సాగించుకుంటున్నాడు. కె.వి.పి వైఖరి ఒక్క వై.యస్ ఆత్మనే కాదు, వై.యస్ మరణా నంతరం ఆయన కోసం ప్రాణాలిచ్చిన వందలాది మంది ఆత్మలను సైతం క్షోభ పెడుతోంది.

"రాజన్నా" మీరు మళ్ళీ పుట్టాలని, మీ పాలన మళ్ళీ చూడాలని కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష, లక్షలాది కుటుంబాల ఆశ. అవును మీరు మళ్ళీ మళ్ళీ పుట్టండి కాని ఇలాంటి "మిత్ర"ద్రోహాలను మాత్రం దరిచేరనీయకండి. ఇది ప్రతి ఆంధ్రుడి ఆవేదన, నిజమైన స్నేహబంధాన్ని ఆస్వాదించే వారి నివేదన.

## కాలధర్మం

### మొలకల మోహన్‌రెడ్డి



"ఊరికి ఉపకారి" చిత్ర నిర్మాత, నెల్లూరులో గైనకాల జిస్టు డాక్టర్ పి.యశోధర తండ్రి, స్వర్గీయ డా॥ యం.యస్.రెడ్డి బావమరిది మొలకల మోహన్‌రెడ్డి(82) ఈ నెల 13వ తేదీ కన్నుమూసారు. కోవూరుకు చెందిన మోహన్‌రెడ్డి గూడూరులో స్థిరపడ్డారు. మైకా, నిమ్మకాయల వ్యాపారంలో అడుగుపెట్టారు. గూడూరులో సుందర మహల్ అధినేతగా అందరికీ సుపరిచితుడు. 'ఊరికి ఉపకారి', 'దొరలుదొంగలు' అనే సినిమాలను నిర్మించారు. గూడూరు నర్సింగరావుపేటలోని రామాలయ నిర్మాణానికి విరాళమిచ్చారు. కోరా ఎడ్యుకేషన్ సంస్థ కోసం సుందరమహల్‌లో కొంత స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. పేద విద్యార్థుల చదువు కోసం ఎంతో ఖర్చుపెట్టారు. గూడూరులోని పి.అర్ క్లబ్ సభ్యుడిగా సామాజిక సేవలందించారు.


ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి మామగారైన రమణారెడ్డితో కలిసి బెంగుళూరులో హోటల్ వ్యాపారం నిర్వహించారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తెకాగా కుమారుడు డాక్టర్ పురంధర్‌రెడ్డి హైదరాబాద్‌లోని వాసన్ 'ఐ' హాస్పి టల్‌లో అప్తమాలజిస్టుగా, కుమార్తె డాక్టర్ యశోధర నెల్లూరులో గైనకాలజిస్టుగా సేవలందిస్తున్నారు. దివంగత డా॥ యం.యస్.రెడ్డి ఈయనకు సొంత బావ అవుతారు. మోహన్‌రెడ్డి మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలుపుతుంది 'లాయర్'.

### పి.సుబ్బరామిరెడ్డి



ప్రియదర్శిని విద్యాసంస్థల ఛైర్మన్ పి.సుబ్బరామిరెడ్డి (53) మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఒమేగా ఆసుపత్రిలో మృతిచెందారు. ఆరోగ్యం సరిలేక చికిత్స పొందుతూ మృతిచెందారు. సుబ్బరామిరెడ్డి పొదల కూరు మండలం ఇరువూరు గ్రామానికి చెందిన సింగారెడ్డి, యశోదమ్మల కుమారుడు తిరుపతి, కనుపర్తిపాడు, సూళ్ళూరుపేట ప్రాంతాల్లో ఎంసీఏ, ఎంబీఏ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించారు. ఈయనకు భార్య గిరిజ, కుమారుడు సాయిసింగారెడ్డి, కుమార్తె సాయివైష్ణవి ఉన్నారు. ఆయన మృతికి 'లాయర్' నివాళులర్పిస్తోంది.

## తమిళనాడు గవర్నర్ రాక



తమిళనాడు గవర్నర్ కె.రోశయ్య ఏప్రిల్ 1వ తేదీ నెల్లూరుకు వస్తున్నారు. ఆరోజు స్టోన్‌హౌస్‌పేటలోని ఎస్‌బివిఎస్ కల్యాణ మండపంలో జరిగే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవసభలో ఆయన విశిష్టఅతిధిగా పాల్గొనమన్నారు. ఆరోజే వైశ్యభవనం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. నెల్లూరు అర్బన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోట గురు బ్రహ్మం అధ్యక్షతన జరిగే ఈ కార్యక్ర మంలో గౌరవ అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కె.శ్రీరామనాగేశ్వర రావు, మాజీఅధ్యక్షులు యిమ్మడిశెట్టి కోటే శ్వరరావు, అమరవాది లక్ష్మీనారాయణ, పి.మాణిక్యప్రభు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు రావిపూడి భవాని, మాజీప్రధాన కార్యదర్శి సామ్రాజ్య లక్ష్మి, నెల్లూరుజిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లా నాగరాజు, అర్బన ఆర్యవైశ్య సంఘం ప్రధానకార్యదర్శి తులసి చంద్రశేఖర్‌లు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులంతా పాల్గొని సభను జయప్రదం చేయాలని అర్బన్ ఆర్య వైశ్యసంఘం నూతన అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, ప్రధానకార్యదర్శి సరాబు సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో కోరారు.

## కార్పొరేషన్ బడ్జెట్‌కు ఆమోదం

నెల్లూరు నగరపాలకసంస్థ 2013-14 బడ్జెట్‌ను 200కోట్లుతో తయారు చేసారు. సోమవారం కార్పొరేషన్ కార్యాల యం మేయర్ ఛాంబర్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రత్యేకాధికారి బి.రామిరెడ్డి ఆమోదముద్ర వేశారు. అనంతరం బడ్జెట్ ముసాయిదాను విడుదల చేసారు. ఈ బడ్జెట్ 10,96,36,500లు ప్రారంభ నిల్వతో ప్రారంభమైంది. జమలుగా 188,80,03,000లు అంచనా వేశారు. ప్రారంభనిల్వతో కలిపి మొత్తం జమలు 199,76,39,500గా పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో సంక్షేమం, పౌరసేవలకు అధిక ప్రాధాన్యమిచ్చినట్లు అధికారులు పేర్కొ న్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ టియస్ఆర్ ఆంజనేయులు డిప్యూటీ కమీషనర్ కె.భాగ్యలక్ష్మి, ఎంఇ సంపత్‌కుమార్, ఎంహెచ్‌ఓ సుబ్బరాజు, సిటీప్లానల్ వరప్రసాద్, మేనేజర్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## సిఐడి బదిలీలు

నెల్లూరు డివిజన్ సిఐడీ విభాగంలో డిఎస్పీ, ఇన్‌స్పెక్టర్లను బదిలీచేస్తూ అడిషనల్ డిజి కృష్ణప్రసాద్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. నెల్లూరు డిఎస్పీగా పనిచేస్తున్న కృష్ణకిశోర్‌రెడ్డిని నెల్లూరుకు బదిలీచేశారు. ఇటీవల ఇన్‌స్పెక్టర్లుగా పదో న్నతి పొంది హైదరాబాద్ సిఐడీ కార్యా లయంలో రిపోర్ట్‌చేసిన కె.రామకృష్ణారెడ్డి, వి.శ్రీనివాసులురెడ్డి, బి.ప్రభాకర్, బ్రహ్మయ్య, టి.మురళీకృష్ణలను నెల్లూరుకు బదిలీచేశారు.

## వైభవంగా స్వామిదాస్ వార్షికోత్సవం



డా॥ కె.జయంత్‌ను 'స్వామిదాస్ స్మారక అవార్డు'తో సత్కరిస్తున్న లిల్లీ స్వామిదాస్

నెల్లూరు బాలాజీనగర్‌లో వున్న బి.స్వామిదాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు 43వ వార్షికోత్సవం ఇటీవల డా॥ వి.జె.విక్టర్(ఇంటర్నేషనల్ కన్సల్టెంట్), షీలా సుకుమార్(యుఎస్ఏ), పి.వి.సుబ్బారెడ్డి, బి.లిల్లీ స్వామిదాస్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 43 సంవత్సరాల క్రితం జిల్లా విద్యాశాఖాధికారి స్వర్గీయ బి.స్వామిదాస్‌చే స్థాపించబడి క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత విద్యాప్రమాణాలు, ఆంగ్లంపై పట్టు అనే నాలుగు స్థంభాలపై కట్టబడి ఈనాటి వరకు అదే బాటలో పయనిస్తూ ఎన్నో వందల స్కూళ్ళు వచ్చినా ఆ స్థానాన్ని పదిల పరచుకుంటూ, విద్యార్థులను ఉన్నత ఆశయాలతో, మంచి దృక్పథంతో తీర్చిదిద్దుతున్నారని యాజమాన్యాన్ని కొనియాడారు. స్వర్గీయ బి.స్వామిదాస్ స్మారక అవార్డును డా॥ తులసి, జయప్రకాష్‌ల కుమారుడు, పూర్వ విద్యార్థి డా॥ కె.జయంత్ (గ్యాస్ట్రో ఎంట్రియాల జిస్ట్, మెడిసిటీ, హైద రాబాద్)కు అందజేసి సత్కరించారు.



ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక ప్రదర్శ నలు అందరిని ఆకట్టు కున్నాయి.

## రత్నం విద్యార్థులకు బంగారు పతకాలు



ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో 2012-13 పరీక్షల్లో డా॥కిషోర్స్ రత్నం ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. గత ఏడాది డిసెంబరులో పరీక్ష ప్రాథ మిక స్థాయిలో విద్యార్థులు మ్యాథ్స్ జీనియస్ అవార్డులను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ డా॥ కృష్ణకిషోర్ తెలిపారు. బంగారు, కాంస్య, రజత పతకాలను సాధించిన విద్యార్థులను వాసంతి కిషోర్, జనరల్ మేనేజర్ శ్రీరామ్మూర్తి నాయుడు, ప్రిన్సిపల్ పవిత్ర మేనేజర్ రఘురాం, ఏఓ వి.కృష్ణలు అభినందించారు.




తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో హోమ్‌సైన్స్ విభాగంలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న శ్రీమతి పొన్నంపల్లి సునీతను విశాఖపట్టణంలోని ఏ.పి.స్టేట్ కల్చరల్ అవేర్‌నెస్ సొసైటీ వారు విశాఖపట్నంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. హోమ్‌సైన్స్ విభాగంతో పాటు పలు రంగాలలో సునీత సాధించిన విజయాలకు గుర్తుగా వారు ఈ సత్కారాన్ని అందించారు. కుప్పం విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ కె.రత్నయ్య ఈ పురస్కారాన్ని అందజేశారు.

PDF Compressor Free Version





ఎన్నికలలో వున్న వేడిని, ఓట్ల లెక్కింపులో వున్న టెన్షన్‌ను, గెలుపులో వున్న మజాను, ఓటమిలో వున్న వేదనను చూడాలంటే పంచాయితీ ఎన్నికలను పరిశీలించాల్సిందే!

# పల్లెపోరుకు "సై"


లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపల్... ఇలా ఏ ఎన్నికలకూ లేని ప్రాధాన్యత పంచాయితీ ఎన్నికలకు వుంటుంది. దీనికి కారణం ఈ ఎన్నికలు పార్టీల మధ్య జరగవు. గ్రామాలలోని వ్యక్తులకు మధ్య, వర్గాలమధ్య జరుగుతుంటాయి. కాబట్టే ఏ ఎన్నికలలో లేనంత హింస పంచాయితీ ఎన్నికలలో చోటుచేసుకుంటుంది.

రాష్ట్రంలో పంచాయితీ సమరానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మన జిల్లాలోనూ అధికారులు ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బందోబస్తు వంటి ఏర్పాట్లలో వున్నారు. జిల్లాలో 936 పంచాయితీలకు ఎన్నికలు జరుగనున్నాయి. నెల్లూరు నగరపాలకసంస్థలో, ఆత్మకూరు, సూళ్లూరుపేట మున్సిపాల్టీలలో చేరిన పంచాయితీలకు ఎన్నికలు వుండవు.

పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో రాజకీయ సందడి నెలకొంది. వాతావరణం వేడెక్కుతుంది. ముఖ్యంగా ప్రతి గ్రామంలోనూ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలంగా వున్న దృష్ట్యా రేపటి పంచాయితీ ఎన్నికలు ఎంతో ఆసక్తికరంగా మారబోతున్నాయి. ఈమధ్యే సహకార ఎన్నికలు ముగిసాయి. ప్రతిచోటా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాయి. ఎక్కువ సొసైటీలను చేజిక్కించుకున్నాయి. సొసైటీలలో డబ్బులు కట్టి ఓటర్లను చేర్పిస్తారు కాబట్టి అక్కడ అధికారపార్టీదే పైచేయి అయ్యింది.

మరి రేపు పంచాయితీల సంగతేంటి? ఇక్కడా పార్టీల అవసరం లేదు. మ్యాచ్ ఫిక్సింగ్‌లకు అవకాశముంది. గ్రామాలలో మొన్నటి లాగే కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలు కలిసే తమ అభ్యర్థులను నిలబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ వాళ్లు తమ సత్తాను చాటడానికి ఈ ఎన్నికలనే వేదికగా చేసుకుంటున్నారు.

గ్రామాలలో పార్టీ పటిష్టతకు, వర్గాల సమీకరణకు పంచాయితీ ఎన్నికలు చాలా కీలకం. ఈ సమరంలో ఎవరు సత్తా చాటుతారో చూద్దాం.



## తారాస్థాయికి...

# నేతల కుమ్ములాట!

నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డికి కాంగ్రెస్‌పార్టీ అంటే చాలా అభిమానం. ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలకు మంచి అభిమాని. అలాంటి నాయకుడు జగన్‌ను వెన్నంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చూసి చాలామంది ఆశ్చర్యపోయారు. ఈయనేంటబ్బా, కాంగ్రెస్‌ను వదిలి వైకాపాలో చేరడం అనుకున్నారు. ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరాడో జనానికి, ముఖ్యంగా వైకాపా కార్యకర్తలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుంది.

రాజశేఖర్ హీరోగా నటించిన ఓ తెలుగు సినిమాలో అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టడానికి విలన్ తన కూతురినే ఆ ఇంటికి కోడలిగా పంపిస్తాడు. ఇంట్లో దీపం వెలిగించాల్సిన ఆ కోడలు ఇంటికే నిప్పు పెడుతుంది. అలాగే జిల్లాలో వైకాపాను బల హీనం చేయడానికి కాంగ్రెస్ ప్రయోగించిన అస్త్రమే మేకపాటి రాజమోహన్‌రెడ్డి అనే అనుమానం బలపడు తుంది. కార్యకర్తలు వారిని ఆ విధంగా అనుమాని స్తున్నారు. ఎందుకంటే పార్టీ పెద్దరికం పేరుతో వారు చేస్తున్న రాజకీయాలు, తీసుకుంటున్న నిర్ణయాలు ఈ అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. వారు అనుస రిస్తున్న పోకడల వల్ల పార్టీ బలహీనపడుతుందని కార్యకర్తలే ఆవేదన చెందుతున్నారు.

జిల్లా స్థాయిలో పార్టీని పట్టుకొచ్చేటంతటి శక్తి సామర్థ్యాలు వారికి లేవు. టైం బాగుండి గాలి వాటంలో వరుసగా గెలుస్తున్నారు గాని, లేకుంటే వాళ్లు చేసే రాజకీయాలకు వరుసగా ఓడేవాళ్లు. ఉదయగిరి నియోజకవర్గానికే ఎక్కువ. మొన్న సొసైటీ ఎన్నికలలో సొంత మండలమైన మర్రిపాడు మండ లంలోనే వాళ్లు ఏ మాత్రం పొడిచారో అందరూ చూసారు. బూదవాడ, భీమవరం సొసైటీలను పోగొట్టుకోవడమే కాక సొంత వూరు బ్రాహ్మణపల్లి సెగ్మెంట్‌ను కూడా గెలిపించుకోలేకపోయారు. ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసిందన్నట్లు... సొంత మండలంలోనే సరిగా రాజకీయాలు నడపలేని మేకపాటి సోదరులు జిల్లా మొత్తం పెత్తనం వెలగబెట్టాలనుకుంటున్నారు.

సరే, అదన్నా సక్రమంగా ఏడుస్తున్నారా అంటే అదీ లేదు. తలా తోక లేకుండా చేస్తున్నారు. జగన్‌తో పాటే కాంగ్రెస్ నుండి బయటకొచ్చి, జగన్ కోసం, పార్టీ కోసం పనిచేస్తున్నవారిని పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పి.అనిల్‌కుమార్ (మిగతా 5వ పేజీలో)



# వెతుకులాట

## నాయకుల కొరతతో తెలుగుదేశం



ఎన్నికలు దగ్గరకొస్తున్నాయంటే ప్రతిపక్ష పార్టీ టిక్కెట్లకు గిరాకీ పెరుగుతుంటుంది. కాని ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ టిక్కెట్ల కోసం చేయిచాపే నాయకులే లేకుండా పోయారు. అంతేకాదు, వచ్చే ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీచేసే నాయకుల కోసం తీవ్రంగా వెతకాల్సి వస్తుంది.

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఒక్కో సీటు కోసం ఇద్దరు అంతకుమించి ఎక్కువ మందే పోటీ పడుతున్నారు. ఎన్నికలు దగ్గరకొస్తున్నాయంటే ప్రతిపక్ష పార్టీ టిక్కెట్లకు గిరాకీ పెరుగుతుంటుంది. ఎందుకంటే ప్రభుత్వం మీద వ్యతిరేకతతో ప్రజలు ప్రతిపక్షాన్ని గెలిపిస్తారనే నమ్మకం.

కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ టిక్కెట్ల కోసం చేయిచాపే నాయకులే లేకుండా పోయారు. మన జిల్లానే చూసు కుందాం... తెలుగుదేశం వాళ్లు రేపటి ఎన్నికలప్పుడు 'క్యాండిడేట్స్ వాంటెడ్' అనే ప్రకటన ఇవ్వాల్సి వస్తుందేమోనని పిస్తుంది. లోక్‌సభ, అసెంబ్లీలకు పోటీ చేయగల స్థాయి నాయకులు ఆ పార్టీలో క్రమంగా తగ్గిపోయారు. నెల్లూరు లోక్ సభ సీటు ఇస్తామంటే మాకొద్దు బాబు అని నాయకులు దండం పెట్టే పరిస్థితి. 2009లోగాని మొన్నటి ఉపఎన్నికలలో గాని నెల్లూరు లోక్‌సభలో వంటేరు వేణుగోపాలరెడ్డిని పెట్టి లాక్కొచ్చారు. మొన్న ఉపఎన్నికలలో తెలుగుదేశంకు కనీసం డిపాజిట్ కూడా రాలేదు. ఈ పరిస్థితి చూసి రేపటి ఎన్నికలలో ఆ పార్టీ తరఫున పోటీ చేయడానికి ఎవరైనా ముందుకొస్తారా? అంత ధైర్యం చేసే వాళ్లున్నారా? అంతటి అమాయక చక్ర వర్తులెవరైనా వున్నారా? వంటేరు వేణు గోపాలరెడ్డి ఇప్పటికే పార్టీ నుండి వెళ్లి పోయాడు. లోక్‌సభకు పోటీచేయగల స్థాయి నాయకుడు పార్టీలో ఇక సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డే మిగిలివున్నాడు. ఇప్పటికే సర్వేపల్లి, కోవూరు అసెంబ్లీల నుండి వరుసగా మూడుసార్లు ఓడిపోయి వున్నాడు. రేపు లోక్‌సభకు పోటీ చేయ డానికి ఎవరూ ముందుకురాకపోతే ఆయన మెడకు లోక్‌సభ గంట కట్టక తప్పదు.

అసెంబ్లీల వారీగా చూసినా నాయ కత్వ లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కావలి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరు పేటలలో సిటింగ్ ఎమ్మెల్యేలున్నారు. వీరిలో బీద మీద తప్ప ముగ్గురి మీద వ్యతిరేకత వుంది. అయినా సీట్లు మళ్ళీ వీళ్ళకే ఇవ్వక తప్పదు. ఉదయగిరి నుండి బొల్లినేని రామారావు కొంచెం గట్టిగా కనిపిస్తున్నాడు. నెల్లూరునగరం, రూరల్, కోవూరు, సోమిరెడ్డి లోక్‌సభకు పోతే సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాలలో పార్టీకి సరైన నాయకులే లేకుండా పోయారు. ఇప్పుడు అభ్యర్థులు దొరకడమే కాదు, ఎన్నికల ఖర్చు కూడా ప్రధాన సమస్యగా మారింది. ఎన్నికల ఖర్చు కోట్ల లోకి వెళ్లిపోయింది. ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి తెలుగుదేశం తరఫున పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఖర్చులు మేమే భరించి, మీకు కూడా ఎంతో కొంత ఇస్తామంటే గాని తెలుగుదేశంకు అభ్య ర్థులు దొరికేటట్లు లేరు.



## నెల్లూరు ఏజేసీగా...

# చల్లా పెంచలరెడ్డి

నెల్లూరుజిల్లా అదనపు జాయింట్‌కలెక్టర్‌గా సి. హెచ్. పెంచలరెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడ) వైస్‌చైర్మెన్‌గా పనిచేస్తున్నారు. అలాగే సీఎం కిరణ్ సొంత నియోజకవర్గమైన పీలేరు ప్రాంత అభివృద్ధి కమిటీ స్పెషల్ ఆఫీసర్‌గా కూడా వున్నారు. పెంచలరెడ్డిని గతంలోనే నెల్లూరు డిఆర్‌ఓగా బదిలీచేసినా సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఆయన బదిలీని ఆపించి, పీలేరుకు ఆయననే స్పెషల్ ఆఫీసర్‌గా వేసుకున్నారు. నెల్లూరుజిల్లా అనంతసాగరం మండలానికి చెందిన పెంచలరెడ్డి జిల్లాలో కొండాపురం, ఇందుకూరుపేట, టిపిగూడూరు, కావలి, నెల్లూరు లలో ఎమ్మార్వోగా పనిచేసారు. అనంతరం పదోన్నతిపై రాజంపేట, ఏలూరులలో ఆర్డీవోగా చేసారు. తర్వాత ఏలూరులోనే డిఆర్‌డిఏ పిడిగా పనిచేస్తూ ఒంగోలుకు ప్రత్యేకకలెక్టర్‌గా వచ్చారు. ఆ తర్వాత తిరు పతికి తుడ వైస్‌ఛైర్మెన్‌గా బదిలీ అయ్యారు. కొంతకాలం నెల్లూరు జడ్పీ సిఇఓగా పని చేసారు. పెంచలరెడ్డికి నెల్లూరుజిల్లాలో పని చేసే అధికారిగా మంచి పేరుంది.


**అమ్మ ఫర్నిచర్ మాల్**

- సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
- ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్

ఫైనాన్స్ సదుపాయము. ఆదివారం షాపు గలదు.





# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము

తూర్పుకనుపూరు గ్రామం, చిల్లకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా.

## జాతర మహోత్సవ ఆహ్వానము

తేది 02-04-2013 మంగళవారం నుండి
తేది 05-04-2013 శుక్రవారం వరకు

ఆర్యా! శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వారి జాతర మహోత్సవములు ప్రతి సంవత్సరము ఉగాదికి ముందు వచ్చు మంగళవారం ప్రారంభమై శుక్రవారం వరకు జరుగును. ఈ సంవత్సరం తేది 2-4-2013 మంగళవారం మొదలు తేది 5-4-2013 శుక్రవారం వరకు శ్రీ అమ్మవారి జాతర మహోత్సవములు అత్యంత వైభవముగా జరుగును. భక్తుల కోర్కెలు తీర్చు కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ ముత్యాలమ్మ వారిని దర్శించి తరించవలసిందిగా విజ్ఞప్తి!

### జాతర మహోత్సవ కార్యక్రమములు

| | |
|---|---|
| తేది.02-4-2013 మంగళవారం | రాత్రి జాతర ప్రారంభం<br>శ్రీ పోలేరమ్మ వారి "నిలుపు" |
| తేది.03-4-2013 బుధవారం | యారా, శ్రీ గురునాధస్వామి అంకమ్మ దేవతల గ్రామ ఉత్సవము, గొల్లల వేడుకలు |
| తేది.04-4-2013 గురువారం | పగలు శ్రీ గురునాధస్వామి గ్రామ ఉత్సవము<br>రాత్రి అమ్మవారి ఉయ్యాలసేవ |
| తేది.5-4-2013 శుక్రవారం శ్రీ పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవం జరుగును | |

ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమములు జరుగును.

దేవస్థానము అభివృద్ధికి విరాళాలు ఇవ్వదలచిన వారు ఆఫీసునందు చెల్లించి రశీదు పొందవలెను

**జంతు బలులు, మద్యం నిషేధించడమైనది.**


### సేవా కార్యక్రమములు

1. దేవస్థానము నందు శ్రీ అమ్మవారికి ప్రతి మంగళ వారం మరియు పౌర్ణమి నందు పల్లకీసేవ ఉత్సవములు జరుగును. పాల్గొనదలచిన భక్తులు రూ.216/-లు కట్నం చెల్లించి తగు రశీదు నందు వారి పేరు నమోదు చేయించు కొనవలెను.
2. ప్రతి శుక్రవారము మరియు భక్తులు కోరిన రోజులలో శ్రీ అమ్మవారికి వస్త్రాలంకరణ సేవ జరుగును. పాల్గొనదలచిన భక్తులు ముందుగా తమ యొక్క పేర్లు నమోదు చేసుకొని రూ.116/-లు కట్నం మరియు చీర ఇచ్చి వస్త్రాలంకరణ సేవలో పాల్గొనవచ్చును.
3. శ్రీ అమ్మవారికి ఆదివారం, శుక్రవారం, మంగళవారం మరియు ముఖ్యపర్వదినములలో అభిషేకము జరుగును. పాల్గొనదలచిన భక్తులు ముందుగా తమ పేరును నమోదు చేసుకొని రూ.116/-లు కట్నం చెల్లించి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చును.

ఆవుల వెంకటేశ్వర్లు, కార్యనిర్వహణాధికారి

PDF Compressor Free Version






## కుమ్మక్కోపాఖ్యానం

అలనాటి వసుదేవుడు దైవ ప్రేరేపితుడై తన అష్టమ సంతానమైన మగబిడ్డను కంసుని నుండి రక్షించేందుకు, రేపల్లెలో నందుని ఇంటికి వెళ్ళే సందర్భంలో మార్గమధ్యంలో ఒక గాడిద తారసపడ్తుంది. అది ఓండ్రపెట్టే తన రహస్య ప్రయాణం బట్టబయలవుతుందని దానిని అరవొద్దని దాని కాళ్ళు పట్టుకుంటాడు. ఇప్పుడు కలియుగ వసుదేవుడు ప్రభుత్వపక్షపాత ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు తన అక్రమ ఆస్తుల విషయంలో సీబీఐ దర్యాప్తు తప్పించమని హస్తినలో గాడిద(కేంద్రమంత్రి) కాళ్ళు పట్టుకుంటాడు. దాని పర్యవసానమే కుమ్మక్కోపాఖ్యానం!

కురుగూరు రంగనాథం,
నెల్లూరు.

## జనాభా నియంత్రణ అవసరం

కులాలు, మతాలు, ఆచారాల పట్టింపు లేకుండా జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కొన్ని కఠిన చట్టాలను తీసుకురావాలి. జనాభా నియంత్రణను పకడ్బందీగా అమలు చేయాలి. ఒకరు లేదా ఇద్దరు అనే నినాదాన్ని ఒక చట్టంగా మార్చాలి. దేశంలో వున్న వనరులు చాలా పరిమితం. కాని జనాభా అపరిమితంగా పెరుగుతుంది. ఇద్దరికంటే ఎక్కువ సంతానాన్ని కంటే ప్రభుత్వ వసతులు లేకుండా చేసేలా చట్టాలు రూపొందించాలి.

సి. రాజీవి, నెల్లూరు.

## శెభాష్ టీమిండియా

టీమిండియా చేతిలో ఆస్ట్రేలియా వైట్‌వాష్ అయ్యింది. సీనియర్లు లేకున్నా ధోనీసేన సత్తా చాటింది. ఇప్పుడు భారతజట్టు బాగా కుదురుకుంది. అశ్విన్, రవీంద్ర జడేజా, పుజారా, శిఖర్ ధావన్, విజయ్‌లు బాగా రాణించడం శుభసూచకం. స్వదేశంలోనే కాదు విదేశీగడ్డపై కూడా టీమిండియా ఇలాంటి చారిత్రాత్మక విజయాలను నమోదు చేయాలి. స్వదేశంలో పులులుగా పేరున్న భారత్ విదేశీగడ్డపై కాగితపు పులులనే పేరును రూపుమాపాలి.


జి. రవికిరణ్, కలువాయి.

## 'ప్రభా'తం

జాతీయ రాజకీయాలలో అనూహ్యంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్పులన్నీ కూడా ఓ మార్గాన్నే అనుసరిస్తున్నాయి. వాతావరణం చూడబోతే 1977, 1989 నాటిరోజులు గుర్తుకొస్తున్నాయి. 1977లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత అది ఎక్కువకాలం నిలవలేకపోయింది. 1989లో తెలుగుదేశం అనే ప్రాంతీయపార్టీ అధ్యక్షుడు నందమూరి తారకరామారావు నేతృత్వంలో నేషనల్ ఫ్రంట్ ఏర్పడింది. ఆరోజు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దేశంలో వున్న రాజకీయపక్షాలన్నీ ఏకమయ్యాయి. బీజేపీ, వామపక్షాలు వంటి సైద్ధాంతిక విభేదాలుగల పార్టీలు కూడా ఆ ఫ్రంట్ గొడుకు క్రిందకు చేరాయి. అయితే ఇవన్నీ విఫలమైన ప్రయోగాలు. ఆ తర్వాత కూడా సంకీర్ణప్రభుత్వాల శకమే వచ్చింది.

ఇప్పుడు కూడా దేశంలో అటువంటి వాతావరణమే కనిపిస్తుంది. ఏ పార్టీకి కూడా పూర్తి మెజార్టీ అన్న పరిస్థితి లేకుండాపోయింది. జాతీయపార్టీలు ప్రాంతీయ పార్టీల స్థాయికి పడిపోయాయి. దేశంలో 28రాష్ట్రాలుంటే గట్టిగా 8రాష్ట్రాలలో అధికారంలో వున్న జాతీయపార్టీ లేదు. చివరకు ఆయా రాష్ట్రాలలో సైతం ప్రాంతీయపార్టీలతో పొత్తు పెట్టుకుని జాతీయపార్టీలు తమ మనుగడను కొనసాగించాల్సి వస్తుంది.

### దేశానికి ప్రమాదం



మేధావులు ఆలోచించడం లేదు గాని ప్రస్తుతం నెలకొంటున్న రాజకీయాలతో దేశానికి అనర్థాలు జరగబోతున్నాయి. ఇక సంకీర్ణ ప్రభుత్వాలే దేశాన్ని ఏలే పరిస్థితులు దాపురించాయి. రాజకీయ అస్థిరతకు ఇవి సంకేతాలు. ఆర్థిక వ్యవస్థకు ఇవి పెనుభారంగా మారనున్నాయి.

1977లో జనతా, 1989లో నేషనల్ ఫ్రంట్, 1996లో యునైటెడ్ ఫ్రంట్, 1998, 1999లలో ఎన్డీఏ, 2004, 2009లలో యూపిఏ సంకీర్ణ ప్రభుత్వాలే ఏర్పడ్డాయి. దాదాపు 35ఏళ్ల దేశ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే 20 సంవత్సరాల పాటు సంకీర్ణ ప్రభుత్వాలే నడిచాయి. 1979లో ఇందిరాగాంధీ, 1984లో రాజీవ్‌గాంధీ, 1992లో పి.వి.నరసింహారావులు మాత్రమే పూర్తిస్థాయి మెజార్టీలతో ప్రభుత్వాలను నడపగలిగారు. కాలక్రమంలో కాంగ్రెస్ కుటుంబ ఇమేజ్‌ను కోల్పోయింది. ఆయా రాష్ట్రాలలో ఆ పార్టీ పూర్తిగా చచ్చుబడింది. దీంతో కాంగ్రెస్‌కూ లోక్‌సభలో పూర్తి మెజార్టీ వస్తుందన్న ఆశే లేకుండా పోయింది.

ఇప్పటిదాకా జరిగిందే కాదు, ఇక రాబోయేది కూడా సంకీర్ణ ప్రభుత్వాల యుగమే! ఒక జాతీయపార్టీ, ఎక్కువ సంఖ్యలో ప్రాంతీయపార్టీలు కలిస్తే ఆ కూటమే అధికారంలోకి వస్తుంది. యూపిఏ, ఎన్డీఏలకు వ్యతిరేకంగా ప్రస్తుతం మూడోకూటమి నిర్మాణానికి సన్నాహాలు జరుగుతుండడం చూస్తున్నాం. ప్రాంతీయపార్టీలన్నీ కూడా ఒకే గొడుగు క్రిందకు చేరబోతున్నాయి. యూపిఏ నుండి ఇప్పటికే డిఎంకె బయట కొచ్చింది. ఎన్డీఏలో ప్రధానభాగస్వామ్యపక్షమైన దళ్(యు) కూడా బయటకొచ్చే ప్రయత్నాల్లో వుంది. ఇటీవల ఢిల్లీలో ఆ పార్టీ నిర్వహించిన అధికార్ ర్యాలీ ఈ సంకేతాలనందించింది. వామపక్షాలతో పాటు తృణమూల్‌కాంగ్రెస్, బిజూజనతాదళ్, తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్, దళ్(ఎస్) వంటి ప్రాంతీయపార్టీలు యూపిఏ, ఎన్డీఏ కూటములతో సంబంధం లేకుండా వున్నాయి. రేపు ఎస్.పి, బిఎస్పీ వంటి పార్టీలు కూడా యూపిఏను వదిలి బయటకొచ్చే అవకాశాలున్నాయి. ఇవన్నీ కలిసి మూడో కూటమిగా మారుతాయి. రాబోయే ఎన్నికల్లో మూడు కూటముల మధ్య పోరు వుండబోతుంది. ఏ కూటమికి కూడా పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం లేదు. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ఏ రెండు కూటములైనా కలవాల్సిందే! మరి అలాంటి ప్రభుత్వం ఎంతకాలం మనుగడ సాగిస్తుందో చెప్పలేం. సంకీర్ణ ప్రభుత్వాల వల్ల దేశానికి వున్న ప్రమాదం అస్థిరత, మధ్యంతర ఎన్నికలు, ప్రాంతీయ అసమానతలు. కూటమిలోని పార్టీలకు కోపమొచ్చి మద్దతు ఉపసంహరించినప్పుడల్లా కేంద్రదంలోని ప్రభుత్వాలు కూలిపోవడం, మధ్యంతర ఎన్నికలు రావడం జరుగుతుంది. దీనిమూలంగా ఎన్నికల రూపంలో దేశ ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడుతుంది. ఎన్నికల పేరుతో దేశప్రజలు, అధికార యంత్రాంగానికి కొంతకాలం పని చేటవుతుంది. ఇక సంకీర్ణ ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీలు తమ హవాను కొనసాగిస్తుంటాయి. కేంద్ర కేబినెట్‌లో కీలకమైన శాఖలు ప్రాంతీయపార్టీల చేతుల్లోనే వుంటాయి. సంబంధిత శాఖల మంత్రులు తమ శాఖల పరిధిలో నిధులను ఎక్కువశాతం తమ సొంత రాష్ట్రాలకే కేటాయించుకుంటుంటారు. దీనివల్ల రాష్ట్రాల మధ్య సమతుల్యం దెబ్బతింటుంది. ఇప్పుడు మనం చూస్తూనే వున్నాం. రైల్వేశాఖ మంత్రిగా వున్నోళ్ళు ప్రతి రైల్వేబడ్జెట్‌లో తమ సొంత రాష్ట్రానికే ఎక్కువ కేటాయింపులు జరుపుతుండడం.

సంకీర్ణ ప్రభుత్వాలతో వున్న మరో చేటు ప్రజలు కోరుకున్న నాయకుడు ప్రధాని కాలేడు. 6సీట్లున్న దేవేగౌడ దేశానికి ప్రధాని కాగలిగాడు, కనీసం ఆయన సొంత రాష్ట్రమైన కర్నాటక ప్రజలు కూడా ఆయనను ప్రధానిగా కోరుకుని వుండరు.

కాబట్టి సంకీర్ణ సంస్కృతి మరింత ముదరకముందే దేశం దీని నుండి బయటపడాలి. మన ఎన్నికల వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావాలి. దేశ ప్రధానిని ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకునే విధానం ప్రవేశపెట్టాలి. అప్పుడే ప్రజాభిప్రాయం ప్రతిబింబించగలుగుతుంది. జాతీయ రాజకీయాలపై ప్రాంతీయ పార్టీల ప్రభావాన్ని నియంత్రించాల్సి వుంది.

## 'అంతర్'జాతీయం

- ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్‌బచ్చన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ జాతీయ అవార్డును ప్రకటించింది.
- ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తన పనితీరును సరిదిద్దుకోవాలని ఆయన తండ్రి, సమాజ్‌వాదీపార్టీ అధినేత ములాయంసింగ్ యాదవ్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో అవినీతి పెరిగిందని బీజేపీ అగ్రనేత అద్వానీ చేసిన వ్యాఖ్యలను ములాయం సమర్థించారు. అద్వానీ వంటి సీనియర్ నాయకుడు ఎప్పుడూ అబద్ధం చెప్పరన్నారు.
- క్రికెట్ చరిత్రలో టీమిండియా సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. చరిత్రలో తొలిసారిగా 4-0 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఢిల్లీలో జరిగిన నాలుగో టెస్ట్‌లో కూడా టీమిండియా ఆస్ట్రేలియాపై ఘనవిజయం సాధించి చరిత్రలోనే అత్యుత్తమ విజయాన్ని అందుకుంది. 1969-70సీజన్‌లో పటౌడీ నేతృత్వంలోని జట్టు 3-0 తేడాతో న్యూజిలాండ్‌పై నెగ్గడమే ఇప్పటివరకు భారత అత్యుత్తమ ప్రదర్శనగా వుంది. దానిని ధోనిసేన తిరగరాసింది.
- ఇప్పుడు వాడుతున్న కండోమ్‌ల కంటే మెరుగైన, చౌకయిన కండోమ్‌ల తయారీ నమూనా ఇస్తే 5.4కోట్లు(10లక్షల డాలర్లు) ఇస్తామని బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ప్రకటించింది.
- పాకిస్థాన్ మాజీ సైన్యాధ్యక్షుడు ముషారఫ్ 4ఏళ్ళ తర్వాత ఆదివారం పాకిస్థాన్‌లో అడుగుపెట్టారు. తీవ్రవాదుల బెదిరింపులను లెక్కచేయకుండా ఆయన దుబాయ్ నుండి కరాచీకి చేరుకున్నారు.
- ఉన్నత న్యాయమూర్తుల నియామకంలో పారదర్శకత వుండాలని బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తుల నియామకాలు, బదిలీల ప్రక్రియలో కార్యనిర్వాహక వ్యవస్థకూ పాత్ర వుండాలని ఆయన తన బ్లాగ్‌లో వ్యాఖ్యానించారు.
- భవిష్యత్‌లో బీజేపీతో పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవని సమాజ్‌వాదీ పార్టీ స్పష్టం చేసింది. వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ వంటి బీజేపీ నేతలను తమ పార్టీ ప్రశంసించడాన్ని ఆ పార్టీ ప్రధానకార్యదర్శి రాంగోపాల్‌యాదవ్ సమర్థించారు. రాజకీయాలలో ప్రత్యర్థులుంటారేగాని శత్రువులు కాదన్నారు.
- వచ్చే నవంబర్‌లో శ్రీలంకలో జరుగనున్న కామన్‌వెల్త్ భేటీని భారత్ బహిష్కరించాలని అన్నా డిఎంకె, డిఎంకెలు డిమాండ్ చేసాయి. శ్రీలంకలో తమిళులపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా ఈ చర్య తీసుకోవాలని అవి కేంద్రాన్ని కోరాయి.
- తమ నావికులను భారత్‌కు తిరిగి పంపాలని ఇటలీ తీసుకున్న నిర్ణయానికి నిరసనగా ఆ దేశ విదేశాంగశాఖమంత్రి గియాలియో తెర్జీ తన మంత్రిపదవికి రాజీనామా చేసారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- కళ్ళుండీ చూడలేని గుడ్డివాడు కిరణ్. – బి.వి.రాఘవులు తీవ్ర విమర్శ.
వ్యాఖ్య :- ఒకసారి 'ఐ'స్పెషలిస్ట్‌కు చూపిస్తే...

వార్త :- సంజయ్‌దత్ నేరగాడు కాదు. – దిగ్విజయ్‌సింగ్.
వ్యాఖ్య :- మీరు ప్రత్యామ్నాయ కోర్టును నడుపుతున్నట్లున్నారే..!

వార్త :- రాష్ట్రంలో సత్తా చూపిద్దాం. – బీజేపీ శ్రేణులకు వెంకయ్య పిలుపు.
వ్యాఖ్య :- కొంపతీసి అధికారంలోకి వస్తామనుకుంటున్నారా... ఏంటి!

వార్త :- చిన్న సినిమాలకు ఆదరణ పెంచాలి. – నటుడు తనికెళ్ళ భరణి.
వ్యాఖ్య :- చిన్నసినిమాలపై పెద్దమనసు చూపడం లేదా?

వార్త :- సిబిఐ కాంగ్రెస్ జేబు సంస్థ. – అన్నా హజారే.
వ్యాఖ్య :- సిబిఐ సిబ్బందికి జీతాలు కూడా కాంగ్రెస్‌పార్టీ ఆఫీసు నుండే ఇస్తే సరిపోతుంది.

వార్త :- 2014లో మా మద్దతు లేనిదే ప్రభుత్వం వుండదు. – మంత్రి రఘువీరా.
వ్యాఖ్య :- భవిష్యత్ అర్థమైపోయిందన్నమాట!

వార్త :- అవినీతిపై సింహాల్లా పోరాడుదాం. – పాదయాత్రలో చంద్రబాబు.
వ్యాఖ్య :- సింహాలేం పోరాడుతాయి... అవినీతి రాకాసిబల్లి అయితే...?

వార్త :- కాంగ్రెస్‌కు అధికారం బాబు పుణ్యమే. – షర్మిల.
వ్యాఖ్య :- కాంగ్రెసోళ్లు సోనియాగాంధీ ఫోటోలను తీసేసి చంద్రబాబు ఫోటోలు పెట్టుకోవచ్చు.

వార్త :- రాష్ట్రంలోనూ వ్యాట్ ఎత్తేయవచ్చు. – వి. హెచ్.
వ్యాఖ్య :- పన్నులు వేయడమేగాని ఎత్తేయడం కిరణ్ పాలసీ కాదుకదా!

వార్త :- జూన్ రెండోవారంలో లోకేష్ బస్సుయాత్ర.
వ్యాఖ్య :- తెలుగుదేశంకు ఉన్న ఓట్లు కూడా పోతాయేమో?

వార్త :- యూపిఏ పాలనలో పెరిగిన అవినీతి. – గుంటూరు ప్రజాచైతన్య సదస్సులో బీజేపీ నేతలు.
వ్యాఖ్య :- ఏదో ఒకటి పెరిగిందిగా... సంతోషించండి.

వార్త :- రైతుల కోసం ఎంతో చేస్తున్నాం. – శాసనసభలో సీఎం.
వ్యాఖ్య :- అవును, కోతలు, వాతల రూపంలో మీరు చేస్తున్నది చూస్తూనే వున్నాం.

# చీకటి రాజ్యం!

(మొదటిపేజీ తరువాయి)

మూసాంగాని వర్షాకాలమైన నవంబర్, డిసెంబర్ నెలలో కూడా కోతలు విధించిన ఖ్యాతి కిరణ్ సర్కార్‌కే దక్కుతుంది. ఈ కోతల ధాటికి తాళలేకే చాలా పరిశ్రమలు మన రాష్ట్రం నుండి పరారయ్యాయి.

ఇక విద్యుత్ సంక్షోభం తీవ్రంగా వున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. 2002-04 కాలంలో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంకు అడుగులకు మడుగులొత్తుతూ కరెంట్ ఛార్జీలను ఒకేసారి నాలుగింతలు పెంచాడు. తత్ఫలితంగా ఆనాడు రాష్ట్రంలో భారీఎత్తున ఉద్యమాలు చెలరేగడం, బషీర్‌బాగ్ కాల్పుల ఉదంతం చోటు చేసుకోవడం తెలిసిందే! ఆ తర్వాత ఎన్నికలలో ప్రజలు చంద్రబాబుకు తగిన శాస్తే చేసారు.

నేడు కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా చంద్రబాబు బాట పట్టాడనిపిస్తుంది. విద్యుత్ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించే మార్గాలేవీ ఈ ప్రభుత్వం వద్ద కనిపించడం లేదు. దండుకోవడం, పిండుకోవడం మాత్రమే కిరణ్‌కు తెలిసిన విద్య. సర్‌ఛార్జీల పేరుతో దొంకదారుల్లో వేలకోట్లు ముక్కుపిండి వసూలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసారు. ప్రతి ఏటా విద్యుత్‌ఛార్జీలను పెంచడంతో పాటు, ఉచితవిద్యుత్‌పై పరిమితులు విధించేందుకు ప్రతిపాదనలు తయారయ్యాయి. ఛార్జీలు, సర్‌ఛార్జీలు పెంచితే పెంచారు... కరెంటన్నా సక్రమంగా వస్తుందా... అంటే అదీలేదు. కరెంట్ కోతల మూలంగా వ్యాపార, పారిశ్రామిక, వాణిజ్యరంగాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. 70శాతం మంది ప్రజలు ఆధారపడి జీవించే వ్యవసాయ రంగం కుదేలైంది. రాష్ట్రంలో దాదాపు కోటి ఎకరాలలో పైర్లు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది.

కరెంట్ సంక్షోభంపై ఓ పక్క వామ పక్షాల నేతలు నిరసనలు చేస్తున్నారు. ఇతర పక్షాలు ఉద్యమాలు చేస్తున్నాయి. గత 30 ఏళ్ళ కాలంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్ సంక్షోభం నెలకొందని ముఖ్యమంత్రే ప్రకటించారు. దేవుడు దయదలచి వర్షాలు కురిపిస్తే విద్యుత్ సంక్షోభం నుండి గట్టెక్క వచ్చని ఆయన వేదాంతం చెబుతున్నాడు. మరి దేవుడు దయతలవకపోతే ఈ విద్యుత్ సంక్షోభం ఇలా కొనసాగాల్సిందేనా? కేంద్రప్రభుత్వం మెడలు వంచి అదనపు విద్యుత్‌ను తీసుకురాలేరా? రిలయన్స్ గ్యాస్‌ను బయటకు పోకుండా ఆపలేరా? దానిని మన రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగించలేరా? కేంద్రం మెడలు వంచాలన్నా, రిలయన్స్ గ్యాస్‌ను మన రాష్ట్రానికే వినియోగించాలన్నా ముఖ్యమంత్రికి గట్స్ వుండాలి.

అందరూ వై.యస్‌లు కాలేరు... కాబట్టే రామరాజ్యం, ఇందిరమ్మరాజ్యంలకు బదులు ఈ కిరణం పాలనలో మనకు 'చీకటిరాజ్యం' దాపురించింది. పేరుకు ప్రకాశించే "కిరణ"మైనా ఆయన పాలనంతా చీకటే...!

# ఇవి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

గతంలో ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాలకు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మేకపాటి గౌతంరెడ్డిలను సంయుక్తంగా ముఖ్యసమన్వయకర్తలుగా నియమించడం జరిగింది. అయితే తనకు ఏదో ఒక నియోజకవర్గం పూర్తిగా అప్పగించాలని కొమ్మి కోరడంతో తాజాగా ఆయనను వెంకటగిరి చీఫ్ కో-ఆర్డినేటర్‌గా నియమించి, ఆత్మకూరును మేకపాటి గౌతంరెడ్డికి అప్పగించారు. కావలికి గతంలోనే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ముఖ్యసమన్వయకర్తగా ప్రకటించగా మేకపాటి సోదరులు ములిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి ఇవ్వాలంటూ అభ్యంతరం పెట్టారు. దీనిపై ఇంతవరకు కొంత సందిగ్ధ వాతావరణం నెలకొనగా, ఎట్టకేలకు రామిరెడ్డి ప్రతాప్‌కే కావలి ఖరారయ్యింది.

ఇక అసలైన రాజకీయం నెల్లూరు రూరల్, నగర నియోజకవర్గాలలో చోటు చేసుకుంది. రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగరం పి.అనిల్‌కుమార్‌యాదవ్ అనే పేర్లు జగన్ మైండ్‌లో ఎప్పుడో ఫిక్సయ్యాయి. వాటిని మార్చాలని మేకపాటి సోదరులు తీవ్రంగా పోరాడారు. తమ మనుషులుగా రూరల్ నుండి ఆనం వెంకటరమణారెడ్డిని, నగరం నుండి అబ్దుల్ అజీజ్‌ను ప్రతిపాదించారు. ఈమేరకు శ్రీధర్‌రెడ్డి, అనిల్ పేర్లను ప్రకటించకుండా కొద్దిరోజులు బ్రేక్ కూడా వేసారు. అయితే మేకపాటి సోదరులు అభ్యంతరం పెడుతున్న విషయం జైలులో వున్న జగన్ దాకా పోయింది. ఆయన మరో ఆలోచనకు తావు లేకుండా రూరల్ నుండి శ్రీధర్‌రెడ్డి, నగరం నుండి అనిల్ పేర్లను ఖరారు చేసేసారు.

ఒక్క సూళ్ళూరుపేటకే ఇంకా ఎవరినీ నియమించలేదు. మాజీఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, మాజీమంత్రి పసల పెంచలయ్య అల్లుడు సంజీవయ్య రంగంలో వున్నారు. గతంలో ఎమ్మెల్యేగా వున్నప్పుడే నెలవల మీద ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వుండేది. కాని సంజీవయ్య పట్ల మాత్రం ప్రజలలో సానుభూతి వుంది. మాజీ మంత్రిగా పనిచేసిన పసల పెంచలయ్య అల్లుడిగా, ప్రభుత్వశాఖలో సమర్ధనీయమైన మాజీఅధికారిగా సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని అధికశాతం బలపరుస్తున్నారు. నెలవలపై వున్న తీవ్రమైన వ్యతిరేకత కూడా ఇక్కడ సంజీవయ్యకు అనుకూలంగా మారింది.


జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పరంగా జరిగిన అభ్యర్థుల ఎంపికపై జగన్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. "ఒకసారి కమిట్ అయ్యానంటే నా మాట నేనే వినను" అనే పోకిరి డైలాగ్ ఇక్కడ గుర్తుకొస్తుంది. జిల్లాలో తమ సొంత అజెండాను అమలు చేయాలని, తమ సొంత మనుషులను ఆయా నియోజకవర్గాలకు కన్వీనర్లుగా పెట్టుకోవాలని మేకపాటి సోదరులు చేసిన ప్రయత్నాలు నీరుగారిపోయాయి. వాళ్ళు కో-ఆర్డినేటర్ల ఎంపిక విషయంలో వేలు పెట్టకపోయి వుంటే కనీసం పార్టీలో పెద్దరికాన్నన్నా నిలుపుకుని వుండేవాళ్ళు. అనుభవజ్ఞులైన రాజకీయవేత్తలకి ధనవంతులైన రాజకీయనేతలకీ వున్న తేడా ఇదే. వీళ్ళు లీడర్‌లు కాగలరే తప్ప క్యాడర్‌కు దగ్గర కాలేరు. ఇకనైనా మారతారేమో చూద్దాం.

# నేతల కుమ్ములాట

(3వ పేజీ తరువాయి)

యాదవ్‌లు మేకపాటి సోదరుల టార్గెట్‌లో వున్నారు. పార్టీలో అందరూ పనిచేస్తున్నా మొదటినుండి పనిచేస్తున్న నాయకులుగా వీరికి గుర్తింపు వుంది. వీరిలో కాకాణికి సీటు రాకుండా ఆపడం మేకపాటి వల్ల కాదు. మిగతావారికైనా ఆపాలనేది మేకపాటి బ్రదర్స్ పంతం. వీరికి ప్రత్యామ్నాయంగా మరో ముగ్గురు నాయకులను తెర మీదకు తెచ్చిపెట్టి వున్నారు. జగన్ గాలి వుంది కాబట్టి ఎవరికి సీటొచ్చినా గెలుస్తారనే నమ్మకంతోనే ఎల్లయ్య, పుల్లయ్యలను కూడా రంగంలోకి తెచ్చారు. కాని ఇంత చేసి కూడా మేకపాటి ఆటలు సాగలేదు. జగన్ ఎవరికైతే ప్రాధాన్యతనివ్వాలనుకున్నాడో వారికే ఇచ్చాడు. దీంతో మేకపాటికి దిమ్మతిరిగినట్లైంది.

గాలి వాటంలో ఒకసారే ఎన్నికలు జరుగుతాయి. రెండోసారి ఎన్నికలకు పోవాలంటే నాయకులు సమర్థులై వుండాలి. రేపటి ఎన్నికల గురించి కాదు, ఆ తర్వాత ఎన్నికలను గురించి కూడా ఆలోచించే జగన్ జిల్లాలో ముఖ్యసమన్వయకర్తలను నియమించాడు.

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## సారొస్తారొస్తారా...?
### ఏప్రిల్‌ఫూల్స్ కాముకదా!



గత రెండు మూడు నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న ముఖ్యమంత్రి నెల్లూరు పర్యటన ఎట్టకేలకు ఖరారైంది. ఏప్రిల్ నెల 1,2,3తేదీల్లో ఇందిరమ్మబాట నిర్వహించేందుకు సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి పర్యటన ఖరారైంది. ఈ మూడు రోజులు సిఎం పర్యటనల్లో నెల్లూరు ప్రభుత్వాసు పత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యుత్ సర్‌చార్జి సంక్షోభంతో ఇతర రాజకీయపార్టీల నాయకులు చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలు ఊపందుకుంటున్న సమయంలో సిఎం పర్యటన జిల్లాలో ఏ మేరకు ఫలిస్తుందో వేచిచూడాలి.

## హాకీ అభివృద్ధే లక్ష్యం!
### ఆంధ్రా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పక్కన మలిరెడ్డి శ్రీనివాసులు

నెల్లూరు ఆర్‌టిసి దగ్గర గల పావనీ రెసిడెన్సీలో ఈనెల 23న ఆంధ్రాహాకీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. తదుపరి ఆ అసోసియేషన్ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇండియన్ హాకీ ఫెడరేషన్‌కు అనుబంధంగా వున్న ఆంధ్రా హాకీ ఫెడరేషన్ హాకీ అభివృద్ధే లక్ష్యంగా సాగుతుందని తెలిపారు. ఇండియన్ హాకీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడిగా నెల్లూరీయులైన డీజీపీ వేణుంబాక దినేష్‌రెడ్డి వ్యవహరించడం ఆనందదాయకమని, దేశంలో హాకీ ఆయన నేతృత్వంలో కొత్త పుంతలు తొక్కుతుందని అన్నారు. జాతీయ క్రీడ అయిన హాకీ అభివృద్ధికి సంబంధించి వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతో సమీక్షించామని వారి సహకారంతో రాష్ట్రంలో నైపుణ్యంగల హాకీ క్రీడాకారులను గుర్తిస్తామని తెలిపారు. తగిన శిక్షణతో వారిని ఉత్తమ క్రీడాకారులుగా తయారయ్యేలా ఆంధ్రా హాకీ అసోసియేషన్ కృషి చేస్తుందని అన్నారు.

సమావేశంలో ఆంధ్రా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎ.ప్రసన్నకుమార్‌రెడ్డి, కోశాధికారి మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే... కఠినచర్యలు
### జిల్లా ఎస్పీ బివి రమణకుమార్



మహిళల సమస్యలు వింటున్న ఎస్పీ బి.వి.రమణకుమార్

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బివి రమణ కుమార్ పేర్కొన్నారు.

సోమవారం ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో ఉమెన్ కౌన్సిల్ కమిటీతో అత్యవసర సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. మహిళలు, యువతుల పట్ల కొంతమంది యువ కానిస్టేబుళ్ళు సెల్‌ఫోన్ల ద్వారా వేధిస్తున్నట్లు సమాచారముందని వారు చేసే తప్పులు పోలీసుశాఖపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. మహిళలను వేధించే కానిస్టేబుళ్ళను గుర్తించాలన్నారు. మహిళా సమస్యల కోసం ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు దీనిపై పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. మన జిల్లాలో మహిళా కానిస్టేబుళ్ళు తక్కువగా ఉన్నారని, మహిళా పోలీస్‌స్టేషన్లో పని చేసేందుకు సేవా దృక్పథంతో ముందుకొచ్చే 45 నుంచి 50ఏళ్ళ వయసున్న సీనియర్ సిబ్బందిని ఎంపిక చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఎల్‌టి.చంద్రశేఖర్, ఏఆర్ ఏఎస్పీ బిఆర్‌యస్ మూర్తి నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి, రూరల్ డిఎస్పీ బాలవెంకటేశ్వరరావు, మాజీ పోలీసు అధికారులు, స్వచ్ఛందసంస్థల సభ్యులు, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పకు వెండి పాత్ర కానుక

నగరంలోని వేదాయపాలెంలో ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో సోమవారం సాయంత్రం సుమారు లక్షరూపాయలు విలువచేసే వెండి నిత్యనైవేద్య పాత్రను నగరానికి చెందిన ముచ్చాల విజయకుమార్‌రెడ్డి, రమాదేవి, శ్రీనివాసులురెడ్డి, సునందలు కానుకగా సమర్పించారు. ఈ వెండి పాత్రను ఆలయ అర్చకులు శ్రీ స్వామి అయ్యప్ప సేవాసమితి కార్యదర్శి జి.శేషగిరిరావు, ఉపాధ్యక్షులు బాలాస్వామి స్వీకరించారు.



ఈ నెల 24వ తేదీన నెల్లూరులో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పక్కన ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

## నెల్లూరు తహశీల్దార్‌గా నరసింహులు

నెల్లూరు తహశీల్దార్‌గా ఎం.నరసింహులును నియమించారు. సంగం తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీ మీద ఇక్కడకొచ్చారు. ఇస్కా భక్తవత్సలరెడ్డికి పదోన్నతి వచ్చాక వెంకటాచలం తహశీల్దార్ జనార్ధన్‌రావు నెల్లూరు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా వ్యవహరిస్తూ వచ్చారు. డ్వామాలో ఏఓగా పనిచేస్తున్న కె.శ్రీకాంత్‌ను సంగం తహశీల్దార్‌గా, కలెక్టరేట్‌లో భూవ్యవహారాల తహశీల్దార్‌గా పనిచేస్తున్న బి.రామకృష్ణను పొదలకూరు తహశీల్దార్‌గా బదిలీ చేసారు. జలదంకి తహశీల్దార్‌గా పనిచేస్తూ సెలవులో వున్న జి.వెంకటేశ్వర్లును కలెక్టరేట్‌లో భూవ్యవహారాల తహశీల్దార్‌గా నియమించారు.

## గ్రామీణ సిఐకి వీడ్కోలు

స్పెషల్ బ్రాంచి సిఐగా బదిలీ అయిన నెల్లూరు గ్రామీణ సిఐ జయరామసుబ్బారెడ్డికి ఈనెల 26న ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణ డీఎస్పీ బాల వెంకటేశ్వరరావు, సిఐడీ డీఎస్పీ రాంబాబులు సిఐ జయరామసుబ్బారెడ్డి సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన అత్యంత సమర్థుడుగా ప్రజలలో మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వీడ్కోలుసభలో సిఐలు, ఎస్సైలు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్రికల్చరల్ ఆఫీసర్స్ సంఘం కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఎన్నికలు ఆదివారం వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయంలో జరిగాయి. జిల్లా శాఖ కార్యవర్గసభ్యుల ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా హరిబాబు, కార్యదర్శిగా శేషాద్రి, కోశాధికారి జి.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఓ.పెంచలరాజు, సిహెచ్ పుట్టయ్య, మునెమ్మ, పివి రమణయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరి ఎం.శ్రీకాంత్, పబ్లిసిటీ సెక్రెటరి జి.శ్యామూల్, జాయింట్‌సెక్రెటరిగా కె.రాజశేఖర్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, ఎం.మాధవి ఎంపికయ్యారు. రాష్ట్ర కోశాధికారి సి.ఓంకారయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## ఆనందోత్సాహాలతో సోమిరెడ్డి జన్మదినోత్సవం



విఆర్‌సి సెంటర్‌లో టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సోమిరెడ్డి బర్త్‌డే వేడుక

తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నెల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అల్లీపురంలోని సోమిరెడ్డి ఇంటికి పెద్దసంఖ్యలో నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఇక్కడే వున్న ఎన్టీఆర్ విగ్రహానికి సోమిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు భారీఎత్తున బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానులు భారీ పూలదండలతో సోమిరెడ్డిని సత్కరించారు. తెలుగునాడు విద్యార్థి సంఘం అధ్యక్షుడు కె.తిరుమలనాయుడు ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్‌లో కేక్ కట్ చేసారు.

సోమిరెడ్డి జన్మదిన వేడుకలలో తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, ధర్మవరం సుబ్బారావు, వై.వి.సుబ్బారావు, అంచల వాణి, శింగంశెట్టి మురళీమోహన్‌రావు, రవిచంద్ర, సుధాకర్, అన్నం దయాకర్‌గౌడ్, కొమ్మి రవీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మాకూ అవకాశం కల్పించండి
### మంత్రి ఆనంకు ప్రభుత్వవైద్యుల విన్నపం

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్యశాల) ఆవరణంలో త్వరలో ఏర్పాటుకానున్న వైద్య కళాశాలలో ప్రస్తుతం పనిచేస్తున్న అర్హులైన వైద్యులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు ఆదివారం ఆనం రామనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు డా॥ రామకృష్ణారావు మాట్లాడుతూ కొన్నేళ్ళుగా వైద్య విధాన పరిషత్‌లో నిర్వహిస్తున్న ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి అవకాశం కల్పించడం బాధాకరమన్నారు. ప్రస్తుతం పనిచేసే వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తాత్కాలికంగా నిలుపుదల చేయాలన్నారు. ఇందుకు మంత్రి స్పందించి అర్హులైన వారికి వైద్య కళాశాలలో పనిచేసేందుకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, డా॥ నిర్మల, డా॥ రవీంద్రనాథ్‌ఠాగూర్, డా॥ వెంకటేశ్వర్లు, డా॥ పెంచలయ్య, డా॥ రమణయ్య, డా॥శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూకు రెండు కొత్తకార్లు

నెల్లూరు జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతంకు, గూడూరు సబ్ కలెక్టర్ జె.నివాస్‌కు 24లక్షలు విలువచేసే రెండు కొత్త స్కార్పియో వాహనాలను కేటాయించారు. గతంలో 8వాహనాలు కలెక్టరేట్‌లో ఉండగా రెండు వాహనాలు కలెక్టర్‌కు, ఒక వాహనం జేసీకి కేటాయించారు. అవి మరమ్మత్తులకు గురికావడంతో అదనపు జేసీ వాహనాన్ని వినియోగిస్తున్నారు. మంత్రులు విఐపిలు వచ్చినపుడు రెండు స్టేట్‌కార్లు ఉన్నాయి. అంతేకాకుండా కలెక్టరేట్ సిబ్బంది రికార్డులు తరలించేందుకు రెండు జీపులున్నాయి. డిఆర్‌ఓకు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి హోదాలో ఒక వాహనం ఏర్పాటుచేసారు.

PDF Compressor Free Version





ఏప్రిల్ 1, 2, 3తేదీలలో సీఎం 'ఇందిరమ్మబాట' కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం ముత్తుకూరులో దానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఎస్పీ బి.వి.రమణకుమార్, నెల్లూరురూరల్ డిఎస్పీ బాలవెంకటేశ్వరరావు, ఆర్డీఓ మాధవీలత, కాంగ్రెస్ నాయకులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి

# ఆగని అక్రమరవాణా



- దాడులు చేస్తున్నా... ఫలితం కనిపించని వైనం!

సింహపురి సమాచారం

జిల్లాలో గత కొంతకాలంగా అక్రమంగా రవాణా అవుతున్న ఎర్రచందనాన్ని(ఎర్రబంగారం) అధికారులు పట్టుకుంటున్నా, అక్రమరవాణా మాత్రం ఆగకుండా సాగుతుంది. లక్షలు విలువచేసే ఈ ఎర్రచందనం దుంగలను అక్రమార్కులు ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆదివారం వెలుగొండ అడవుల నుంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా వుంచిన దుంగలను వాహనంతో సహా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాపూరు పెంచలకోన మార్గం మధ్యలోని భైరవకోన సమీపంలో ఎర్రచందనం దుంగలను ఆటోలో తరలిస్తున్నట్లు సమాచారమందుకున్న అటవీశాఖ సిబ్బంది, కొంతమంది ఆటోలో ఎక్కిస్తుండగా ఆటోతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 7లక్షలు ఉంటుందని సమాచారం. ఈ దుంగలను ఆదూరుపల్లి గోదాముకు తరలిస్తున్నారు. ఈ దాడుల్లో స్క్వాడ్ అధికారి వేదయ్య, సిబ్బంది వెంకటేశ్వర్లు, రామకృష్ణరాజు, రవీంద్రబాబు, ఏఆర్ సిబ్బంది రమణ, షఫీ, అలీసాహెబ్, మస్తాన్, సిరాజ్‌లు పాల్గొన్నారు.

# పంతం నెగ్గించుకున్న మంత్రి



ఏఆర్ ఎస్పీ మూర్తి బదిలీ

పాతపోస్టుకే నాగేశ్వరరావు



ఏఆర్ ఏఎస్పీ బదిలీ వ్యవహారంలో చివరకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన పంతం నెగ్గించుకున్నాడు. తనను నమ్ముకున్న సన్నిహితుడి నమ్మకాన్ని నిలబెట్టగలిగాడు.

జిల్లాలో ఏఆర్ ఏఎస్పీగా పని చేస్తున్న ఏసి నాగేశ్వరరావును ఇటీవల ఖమ్మం జిల్లా ఏఆర్ ఏఎస్పీగా బదిలీ చేస్తూ డిజిపి దినేష్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీనికి అనేక కారణాలున్నాయి. నాగేశ్వరరావు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి సన్నిహితుడు. కాబట్టే చాలాకాలం నుండి ఆయన నెల్లూరులోనే వుంటున్నారు. ఆయన పదవీకాలం కూడా ఇంకో ఏడాదే వుంది. ఈలోపు బదిలీ లేకుండా ప్రశాంతంగా ఇక్కడే పదవీవిరమణ చేయాలనుకున్నాడు నాగేశ్వరరావు. వివాదరహితుడు కాబట్టి ఆయనను కదిలించాలనే ఆలోచన కూడా పోలీస్‌శాఖ ఉన్నతాధికారులకు లేదు.

అయితే ఇటీవల ఓ టెలివిజన్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి రామనారాయణరెడ్డి, శాంతిభద్రతల విషయంలో డిజిపి పనితీరును దుయ్యబట్టారు. దీంతో డిజిపికి మండింది. ఉరిమిఉరిమి మంగళంమీద పడ్డట్లు మంత్రి మీద కోపాన్ని డిజిపి, ఏఆర్ ఏఎస్పీ నాగేశ్వరరావు మీద చూపించారు. ఖమ్మంలో ఏఆర్ ఏఎస్పీ అనే పోస్ట్‌ను సృష్టించి అక్కడకు బదిలీ చేసారు. తన బదిలీ విషయం తెలియగానే నాగేశ్వరరావు ఆగమేఘాలమీద మంత్రి వద్దకు పరుగెత్తారు. తన గోడు చెప్పుకున్నారు. మంత్రి దీనిని తన ప్రతిష్టగా తీసుకున్నారు. వెంటనే హోంమంత్రితో మాట్లాడారు. నాగేశ్వరరావు ఖమ్మంకు పోకుండా సెలవుపెట్టారు. ఈలోపు నెల్లూరు ఏఆర్ ఏఎస్పీగా ఐఆర్ఎస్ మూర్తి బాధ్యతలు చేపట్టారు. అయితే హైదరాబాద్‌లో మంత్రి ఒత్తిడి పనిచేయడంతో మూర్తిని మళ్ళీ నెల్లూరు నుండి బదిలీ చేసారు. నెల్లూరు ఏఆర్ ఏఎస్పీగా తిరిగి నాగేశ్వరరావునే నియమించారు.

దీంతో ఏఎస్పీ బదిలీ వ్యవహారంలో మంత్రిదే పైచేయి అయ్యింది.

# వేడుకగా జేసీస్ మహిళా దినోత్సవం



విశిష్ట మహిళలకు పురస్కారాన్నందజేస్తున్న జేసీస్ సభ్యులు

నెల్లూరు స్టోన్‌హౌస్ పేట వప్పులవీధిలోని జేసీస్‌లో ఈనెల 25న జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ మహిళా విభాగం జేసీ రేట్ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు విశిష్ట రీతిలో జరిగాయి. వివిధ రంగాలలో ప్రగతి సాధించిన మహిళామణులను సత్కరించారు. సేవారంగంలో శ్రీనివాసమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నీలం పద్మావతి, మహిళా పారిశ్రామికవేత్త భార్గవి, ప్రగతి ఛారిటీస్ నిర్వాహకులు వినుకొండ సుశీలమ్మ, ప్రణవస్కూల్ ఆఫ్ డ్యాన్స్ నిర్వాహకులు సంధ్యారాణి, ప్లాస్టిక్ సెంటర్ కన్వీనర్ శారదా కృష్ణవేణి, ఆటో మొబైల్ డైరెక్టర్ కొండా మోహిని ఈ సత్కారాన్ని స్వీకరించారు.

కార్యక్రమంలో ముఖ్యఅతిథులు డాక్టర్ మంజులమ్మ, జేసిఐ నెల్లూరు టౌన్ అధ్యక్షుడు తవ్వా శ్రీనివాసులు, జేసీరేట్ జోన్ డైరెక్టర్ చింతాల శాంతి, సాధుసుధారాణి, జేసీరేట్ వింగ్ ఛైర్‌పర్సన్ తవ్వా యోగవల్లి, కార్యదర్శి తిరివీధి సునీతలక్ష్మి, భార్గవి ఆటోమొబైల్స్ యం.డి కొండా బలరామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొండా నిరంజన్‌రెడ్డి, జేసిఐ కోశాధికారి ఎం.సతీష్‌కుమార్, నెల్లూరుటౌన్ కార్యదర్శి కె.వి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

## రామదూత ఆశ్రమానికి కర్ణాటక పిసిసి అధ్యక్షుడు

ప్రకాశంజిల్లా చేవూరులోని రామదూతను కలిసేందుకు కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డా॥ పరశురాం ఈనెల 23న నెల్లూరు చేరారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరు పోలీస్‌గ్రౌండ్‌కు చేరుకున్న ఆయన పోలీస్ అతిథిగృహంలో విశ్రాంతి తీసుకుని రాత్రికి రామదూత ఆశ్రమానికి వెళ్ళారు. జిల్లా ఎస్పీ బివి రమణకుమార్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిసారు.

## విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెట్



వివరాలను వెల్లడిస్తున్న రాజారామిరెడ్డి

నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్శిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో ఈనెల 23న వర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య జి.రాజారామిరెడ్డి పిజి సెట్-2013 నోటిఫికేషన్ విడుదల చేసారు. మార్చి 27 నుంచి దరఖాస్తులు అందుబాటులో వుంటాయని, ఏప్రిల్ 27లోగా పూర్తిచేసిన దరఖాస్తులు యూనివర్శిటీకి అందించాలన్నారు. అపరాధరుసుము 500రూ॥లతో మే 3వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మే 20 నుంచి 30వ తేదీ వరకు ప్రవేశ పరీక్షలు వుంటాయని, రూ.275/- చెల్లించి దరఖాస్తులు పొంద వచ్చన్నారు. విక్రమ సింహపురి యూనివర్శిటీకి ఇది తొలి పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ అని నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఏదైనా జిల్లాలో 25 కంటే తక్కువ దరఖాస్తులు వస్తే వారు నెల్లూరులోనే ప్రవేశ పరీక్ష రాయాల్సి వస్తుందని తెలిపారు. పీజీ సెట్ ఆఫీసును నెల్లూరు ఆర్‌టీసీ బస్టాండు వద్ద శోధననగర్‌లో ఏర్పాటు చేసామని, వివరాలను www.simhapuriuniv.ac.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. రాయలసీమ పరిధి లోని విద్యార్థులకు అందుబాటులో వుండే విధంగా పరీక్షల తేదీలను నిర్ణయిస్తామని తెలిపారు.

# బిట్రగుంటలో ఆగిన పినాకిని



పచ్చజెండా ఊపి పినాకిని ఎక్స్‌ప్రెస్‌ను సాగనంపుతున్న మేకపాటి

మొన్నటి రైల్వే బడ్జెట్‌లో బిట్రగుంటలో పినాకిని ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో పినాకిని ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్ సంబరాలు నిర్వహించారు. నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి పచ్చ జెండా వూపి పినాకిని ఎక్స్‌ప్రెస్‌ను సాగనంపారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ బిట్రగుంటలో ఎన్నో ఎకరాల రైల్వే ఆస్తులున్నాయని, వీటన్నింటిని సద్వినియోగం చేసుకుంటే రైల్వేహబ్‌గా మారుతుందన్నారు. రైల్వేశాఖ మంత్రి పవన్‌కుమార్ బన్సల్‌తో మాట్లాడి బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, స్టేషన్‌మాస్టర్ తిలగం, వైయస్సార్‌సీపీ నాయకులు ఆనం వెంకటరమణారెడ్డి, పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి, కర్తం ప్రతాప్‌రెడ్డి, కె.బాలకొండయ్య, గున్నంరెడ్డి హరికిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసమే కృషి చేస్తాం



సభలో ప్రసంగిస్తున్న సుమంత్‌రెడ్డి

జిల్లా రైతాంగం శ్రేయస్సు కోసం తాము అన్ని విధాలా కృషి చేస్తామని జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ వై.సుమంత్‌రెడ్డి చెప్పారు.

సోమవారం నెల్లూరు శాంతినగర్‌లోని సొసైటీ కార్యాలయంలో జరిగిన మహాజనసభలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను తీర్చే విధంగా పనితనం చూపిస్తామన్నారు. హార్టికల్చర్ విభాగానికి పురుగుమందులను అందజేయడమే కాకుండా, రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను కూడా మార్కెటింగ్ చేయనున్నట్లు చెప్పారు. నెల్లూరు, కావలి, గూడూరు డివిజన్ కేంద్రాలలో వివిధ వ్యవసాయ పరికరాలను మార్కెటింగ్ చేసే డిపోలను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. అలాగే వివిధ రకాల వస్తువులను వినియోగదారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలకు పుస్తకాలు సరఫరా, స్థానిక ఎన్నికలకు మెటీరియల్‌ను కూడా అందిస్తామన్నారు. స్టోన్‌హౌస్‌పేటలోని మార్కెటింగ్ సొసైటీ భవనంలోని పైఅంతస్థును ఖాళీ చేయించి ఆధునీకరిస్తామన్నారు. ఎరువులు, చక్కెర కొరత వున్న రోజుల్లో కూడా మార్కెటింగ్ శాఖ ఎన్నో సేవలందించిందన్నారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలను ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సుబ్బారావు, డీసీసీబీ సిఇఓ రమణారెడ్డి, ఇఫ్కో సీనియర్ జనరల్ మేనేజర్ రవీంద్రనాథ్‌రెడ్డి, డిఎల్‌సిఓ సుధాభారతి, డిప్యూటీ రిజిస్ట్రార్ తిరిపాల్‌రెడ్డి, ఏజేడీ సత్యనారాయణ, బిజినెస్ మేనేజర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



## పరివర్తనం

రావెల పురుషోత్తమరావు,
గుంటూరు, 93941 00531.

ఎప్పటినుంచో నాకు
దూరాలనన్నింటినీ
కలిపి కుట్టాలన్న దృక్కోణం వైపు
దూసుకెళ్లాలన్న తపన
మనసులనన్నింటినీ గుది గుచ్చుకుంటూ
మార్గయానం చేయాలన్న కామన.

ఎంతో కాలంగా
వ్యక్తినిష్ఠంగా
ఒంటరి ద్వీపాల్లో
విహరించి విసిగిపోయానేమో
క్లేశాలమాటున దాగిన
కోశాలవైపు
దృష్టిసారించలేదు.
వాడిగా బ్రతకాలనుకోవడం
సువాసనలను వెదజల్లుతూ
ఒక్కరోజునైనా పరిమళ భరితంగా
ప్రసరించాలన్న దిదృక్ష
నానాటికీ పెరిగిపోయి
పటిష్టపడుతున్నది

మృగదశను వీడడానికి
మనిషికింకెన్ని శకాలు కావాలి?
మనిషి మనిషిగా మనగలిగేలా చేయడానికి
మరో యుగపురుషుడు అవతరించాలా?

పరివర్తనానికి పరమార్థం తెలుసుకుంటే
మానవ జీవితం అన్వర్థమై నిలుస్తుంది
మానవత్వం విజయదుందుభి మోగిస్తుంది
మకిలతనం కనుమరుగై క్రమేపి అదృశ్యమైపోతుంది

### కొండేపూడి నిర్మలకు
## ఉమ్మడిశెట్టి సాహితీ రజతోత్సవ పురస్కారం

ఉమ్మడిశెట్టి సాహితీ రజతోత్సవ పురస్కారం-2012 కోసం ప్రముఖ స్త్రీవాద కవయిత్రి శ్రీమతి కొండేపూడి నిర్మలగారి 'నివురు' కవిత్వం ఎంపికైందని అవార్డు వ్యవస్థాపకులు డా॥రాధేయ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవార్డుకు న్యాయనిర్ణేతలుగా డా॥కె.రామమోహనరాయ్, డా॥మేడిపల్లి రవికుమార్, డా॥బన్న అయిలయ్యగార్లు వ్యవహరించారు. ఈ కవయిత్రి ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, జెండర్ అండ్ కమ్యూనికేషన్స్‌లో రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ రజతోత్సవ పురస్కారసభ జూలై నెలలో అనంతపురంలో జరుగుతుందని డా॥రాధేయ తెలియజేశారు.

## 'ప్రవహించే పాదాలు' ఆవిష్కరణ



ప్రకాశంజిల్లా మార్కాపురంలోని శ్రీ సాధన డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 24న వర్ధమానకవి మంత్రి కృష్ణమోహన్ కవితాసంపుటి "ప్రవహించే పాదాలు" ఆవిష్కరణ జరిగింది. ప్రముఖకవి, కథా రచయిత, విమర్శకులు డా॥ పాపినేని శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సంపుటిని ఆవిష్కరించగా విశిష్ఠ అతిథిగా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, అధివక్తగా ప్రముఖకవి కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొనగా కంభంకు చెందిన ప్రముఖకవి పండితులు ఎస్‌పిటికె ఆచార్య సంపుటి సమీక్ష చేసారు. సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె.మధుసూదన్ సభ నిర్వహించగా సాహితీప్రియులు పాల్గొని మంత్రి కృష్ణ మోహన్‌ను అభినందించారు.

# కిరణ్‌ను పట్టించుకోని నెల్లూరోళ్ళు!

శ్రీను గల్పిక

అది ఐఆర్ 20-420 మున్సిపల్ కార్పొరేషన్ ముదురుదోమలకు ప్రసిద్ధిగాంచిన నెల్లూరు మహానగరం. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం... కలెక్టర్ శ్రీధర్ తన ఛాంబర్‌లో కూర్చుని ఫైళ్లు చూస్తున్నాడు. అప్పుడే క్యాంప్ క్లర్క్ పుల్లయ్య లోపలకు వచ్చి... సార్! సీఎం పేషీ నుండి ఫ్యాక్స్ వచ్చింది. ఏప్రిల్ 1వ తేదీ సీఎం గారు నెల్లూరొస్తున్నారట అని చెప్పాడు. దానికి శ్రీధర్... అలాంటి ఫ్యాక్స్‌లు రోజూ వస్తూనే వుంటాయిలే పుల్లయ్యా... ఆ ఫ్యాక్స్ పేపర్‌ను వన్‌సైడ్‌కు రాసుకోవడానికి వాడుకో అని చెప్పాడు.

★★★★★

జిల్లా ఎస్పీ కార్యాలయం... ఎస్పీ రమణ కుమార్ తన ఛాంబర్‌లో కూర్చుని వివిధ స్టేషన్‌ల అధికారులతో సెట్‌కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్నారు... అప్పుడే లోపలకు స్పెషల్ బ్రాంచ్ సిఐ జయరామసుబ్బారెడ్డి వచ్చారు. విషయం ఏంటని ఎస్పీ అడిగారు. సీఎం గారు వస్తున్నట్లు ఫ్యాక్స్ వచ్చింది సార్. బందోబస్తు ఏర్పాట్లు గురించి వచ్చాను అని జయరామసుబ్బారెడ్డి చెప్పాడు. దానికి ఎస్పీ నవ్వుతూ... నువ్వు ఇక్కడ కొత్త కదా... ఈ ఫ్యాక్స్‌లు వస్తూనే వుంటాయి... ఈ ఫ్యాక్స్ పేపర్లన్నింటిని ఫైల్ చేయిస్తున్నాను. ఆ ఫైల్ ఎక్కడపెట్టాడో నీముందున్న రాంబాబును అడుగు... సీఎం వస్తున్నట్లు ఇప్పటికి ఎన్ని ఫ్యాక్స్‌లు వచ్చాయో లెక్కకట్టి నాకు రేపటి పొద్దునకల్లా చెప్పు. ఈ ఫ్యాక్సులకు నువ్వేమీ కంగారుపడమాకు... ఇవి వస్తూనే వుంటాయి, సీఎం వచ్చేదిలేదు పెట్టేది లేదు. ఇంతకుముందు నిజంగానే ఆయన వస్తున్నాడనుకుని తెగ హడావిడి చేసాం... తీరా తెలిసిందేమిటంటే మనం అలర్ట్‌గా వున్నామా లేదా అని టెస్ట్ చేయడానికే ఇలా ఫ్యాక్స్‌లు పంపారని. నువ్వేం వర్రీకాకు అని చెప్పాడు. ఓహో అదా సంగతి అంటూ జయరామసుబ్బారెడ్డి తన ఆఫీసులోకి వెళ్లిపోయాడు.

★★★★★

అది బాంబు పేలుళ్ళ ప్రయోగాలకు కేంద్రమైన భాగ్యనగరం. బేగంపేట ఎయిర్ పోర్టులో తన కోసం సిద్ధంగా వున్న హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయనతో పాటు వ్యక్తిగత కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ ఎక్కారు. హెలికాప్టర్ నెల్లూరు వైపు బయలుదేరింది. హెలికాప్టర్ ప్రయాణంలో కిరణ్ తన మనసులో ఎన్నెన్నో వూహించుకో సాగాడు. ఒకటికి పదిసార్లు నా పర్యటన వాయిదా పడింది కాబట్టి నా కోసం నెల్లూరు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు వేయి కళ్ళతో ఎదురుచూస్తుంటారు. నేను హెలికాప్టర్ దిగగానే భారీగా బాణాసంచా కాల్చి, పెద్దఎత్తున నాకు పూలదండలేస్తారేమో... అభిమానులు నన్ను తమ భుజాలమీదకెత్తుకుని వూరేగిస్తారేమో... అభిమానుల్లో జేబుదొంగలు కూడా వుంటారు. అందుకే ముందుజాగ్రత్తగా పర్సు ఇంట్లో పెట్టి రావడం మంచిదయ్యింది... అని అనుకుంటూ ఆయన వూహల్లో విహరిస్తుండగానే హెలికాప్టర్ నెల్లూరు పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో దిగింది. కిరణ్‌కుమార్‌రెడ్డి డోర్ తెరచి రెండు చేతులతో నమస్కరిస్తూ 'ఇంద్ర' సినిమాలో చిరంజీవి లాగా దిగాడు. ఆశ్చర్యం... అక్కడ ఒక్క నరమానవుడు లేడు... రెండు ఆవులు, మూడు కుక్కలు, నాలుగు గేదెలు మాత్రం వున్నాయి. కిరణ్‌కు ఆశ్చర్యమేసింది. వెంటనే పి.ఎస్ రావత్‌తో... మనం దిగుతామన్నది పోలీస్‌గ్రౌండ్‌లోనే కదా... ఇంకెక్కడన్నా దిగుతామనుకుని అధికార యంత్రాంగమంతా అక్కడ వుందా? అసలు ఒక్క పోలీసు లేడేంటి అని.. అయినా ప్రోగ్రాం ప్రకారం ప్రభుత్వ వైద్యకళాశాల శంకుస్థాపన కోసం పెద్దాసుపత్రికి వెళ్లాలి కదా, ఇక్కడ చూస్తే ఒక్క కారు కూడా లేదు. ఇక చేసేదేమీ లేక కిరణ్, రావత్‌లు రోడ్డుమీద కొచ్చి అటుగా వెళుతున్న ఒక ఆటోను ఆపారు. పెద్దాసుపత్రికి తీసుకెళ్ళమని ఆటోవాలాకు చెప్పారు. ఆటో రెండు నిముషాలలో పెద్దాసుపత్రి ముందు ఆగింది. కిరణ్ ఆశ్చర్యంతో, రావత్ గారు... మనం ఆటోలో వచ్చినట్లు లేదు, విమానంలో వచ్చినట్లుంది. ఈ స్పీడేంటి అని అన్నాడు. అందుకు రావత్... ఇక్కడ ఆటోలు ఇంతే సార్, నేనిక్కడ జేసీగా పనిచేసినప్పుడు చూసానుగా, శ్రీహరికోట రాకెట్ల కంటే వేగంగా వెళుతుంటాయని చెప్పాడు. మనం హెలికాప్టర్‌కు బదులు ఈ ఆటోలనే వాడితే పోలా... ఎక్కడికైనా హెలికాప్టర్‌లు కంటే తొందరగా పోతుండొచ్చని కిరణ్ అని... ఆటో ఛార్జీ ఎంతిమ్మంటావని ఆటోవాలాను అడిగాడు. అతను పాతికరూపాయలిమ్మన్నాడు. కిరణ్ వుండి... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంది. పదిరూపాయలిస్తాను, సర్దుకో... అని చెప్పాడు. దానికి ఆటోవాలా... ఈ దిక్కుమాలిన ప్రభుత్వంలో మేం బ్రతకలేకున్నాం, అన్ని రేట్లు పెరిగిపోయాయి. ఈ ముఖ్యమంత్రి వుంటే పన్నులు పెంచడమే తప్ప తగ్గించడం తెలియదని తిట్టసాగాడు. అది విని రావత్... ఏయ్ బాబు, ఆయన ఎవరనుకుంటున్నావ్, మన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గారే అని అన్నాడు. అందుకు ఆటోవాలా వారిని ఎగాదిగా చూసి... భలే చెప్పారులే... కిరణ్ కుమార్‌రెడ్డి నెల్లూరెందుకొస్తాడు. వస్తున్నానని చెబుతుంటాడు, అయినా కిరణ్‌కుమార్‌రెడ్డి నెల్లూరొచ్చి నా ఆటో ఎక్కి తిరుగుతున్నాడంటే నమ్మడానికి నేనేమన్నా చెవిలో పూలుపెట్టుకున్న కాంగ్రెస్ హైకమాండ్‌నా అని అనేసి ఆటోతో తుర్రుమన్నాడు. ఆ మాటలతో కిరణ్ తలను పెద్దాసుపత్రి గోడకేసి బాదుకోసాగాడు. అది చూసి పెద్దాసుపత్రి వాచ్‌మెన్ వచ్చి... సార్, అలా తలను గోడకేసి కొట్టొద్దు. సీఎం వస్తున్నాడని మొన్ననే రంగులేయించాం. అది పాడైపోతుందన్నాడు. వీడి బాధ నా తలకు దెబ్బ తగులుతుందని కాదు, గోడకేసిన రంగు పోతుందని అని మనసులో బాధపడసాగాడు కిరణ్. ఆ వాచ్‌మెన్‌తో రావత్ వుండి... ఇక్కడ వైద్యకళాశాల శంకుస్థాపన కోసం శిలాఫలకం ఏర్పాటు చేసారంట కదా... అదెక్కడ అని అడిగాడు. వాచ్‌మెన్ వారితో... అదిగో, ఆ గోతాలు కప్పి వుండేదే శిలాఫలకం. ప్రభుత్వం పడిపోయేలోపు కిరణ్‌కుమార్‌రెడ్డి నెల్లూరు రాకపోతాడా, శంకుస్థాపన చేయించక పోతామా అనే నమ్మకంతో ఆ శిలాఫలకానికి గుడ్డలు కప్పెట్టామని చెప్పాడు. రావత్ వుండి... ఈయనే సీఎంగారు అని అన్నాడు. ఆ వాచ్‌మెన్ ఆశ్చర్యంతో... నాతో జోక్‌లొద్దు, సీఎం ఈరోజు మా వూరికి ఎందుకొస్తాడు అని చెప్పి వెళ్లిపోయాడు. కిరణ్‌కు అరికాల్లో మండింది. ఆ ఎస్పీకి ఫోన్ చేసి విషయం చెప్పు అని రావత్‌ను ఆదేశించాడు. వెంటనే రావత్, ఎస్పీ బి.వి.రమణ కుమార్‌కు ఫోన్ చేసాడు. అవతల ఎస్పీ ఫోన్ ఎత్తగానే రావత్ వుండి... నెల్లూరులో సీఎంగారు దిగి గంటయ్యింది. మీరంతా ఎక్కడున్నారు అని అడిగాడు. ఆ మాట వినగానే ఎస్పీకి అరికాల్లో మండింది. ఎవడ్రానువ్వు... మాతోనే జోక్ లేస్తావా... నెల్లూరులో బాంబులు పెట్టాం... నెల్లూరులో సీఎం దిగారు అని ఫోన్‌లు చేసి మమ్మల్ని ఫూల్స్ చేయడం ఫ్యాషనైపోయింది. ఇలాంటి రాంగ్‌కాల్స్ చేసారంటే వెదికి పట్టి బొక్కలో తోయిస్తాను అని హెచ్చరించాడు. ఎస్పీ మాటలతో రావత్ భయపడి ఫోన్ కట్‌చేసాడు. ఎస్పీ అన్నమాటలను కిరణ్‌కు ఆయన ఇంగ్లీషులో అనువదించి చెప్పాడు. ఈసారి కలెక్టర్‌కు ఫోన్ చేయమని కిరణ్ ఆదేశించాడు. రావత్ కలెక్టర్‌కు ఫోన్ చేసి... సీఎంగారొచ్చి గంటకుపైనే అయ్యింది. మీరంతా ఎక్కడున్నారు, ఏం చేస్తున్నారు అని గద్దించాడు. అప్పుడు కలెక్టర్ శ్రీధర్ ప్రశాంతంగా... బాబూ, ఇలాంటి రాంగ్‌కాల్స్ గురించి నాకు తెలుసు... సీఎం వచ్చారనగానే నేను ఎగబట్టుకుని పోలీసు గ్రౌండ్‌కు పరుగెడుతాను, అక్కడ ఎవ్వరూ వుండరు... అప్పుడు నేను ఫూల్ అవుతాను. రేపు పేపర్లలో ఫూల్ అయిన కలెక్టర్ అని వార్తలు వస్తాయి. ఇదంతా నాకు తెలుసు. ఈరోజు ఏప్రిల్1 అని కూడా తెలుసు. మమ్మల్ని ఫూల్స్‌ను చేసే ప్రయత్నాలు మాని నీ పని నువ్వు చేసుకో అని హితబోధ చేసాడు. అప్పుడు రావత్ సీఎంతో... సార్, మనం ఈరోజు వచ్చి చాలా తప్పు చేసాం, ఇంకోసారి వద్దాం పదండి అని హెలికాప్టర్ ఎక్కించాడు.

★★★★★

## రంగడి హనుమంత సేవలో అపశ్రుతి



పినాకిని నదీ తీరాన వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ స్వామి వారికి జరిగిన హనుమంత సేవలో అపశ్రుతి చోటు చేసుకుంది. హనుమంతునిపై కొలువుతీరి పుర వీధుల్లోకి బయలుదేరిన కొద్దిసేపటికి మోతగాళ్ళు మోస్తున్న దొంతల్లో ఒక దొంత పెళ్ళున విరిగిపోయింది. దీంతో హనుమంత వాహనంపై వున్న స్వామి ఒక పక్కకు ఒరిగిపోయారు. వెంటనే అప్రమత్తమైన మోతగాళ్ళు ఉత్సవం వెంట వెళ్ళిన పూజారులు, భక్తులు స్వామి వారిని కింద పడనివ్వకుండా పట్టుకున్నారు. వేరొక దొంత తెచ్చి స్వామిని తిరిగి ఆలయంలోకి తీసుకెళ్ళి ఉత్సవం నిర్వహణను ఆపేశారు. ఈ ఉత్సవాన్ని రద్దుచేస్తునట్లు అర్చకులు పేర్కొన్నారు.

స్వామి వారిని తిరిగి ఆలయంలోకి తీసుకువెళ్ళి అపశృతి నివారణకు స్వామి వారికి సంప్రోక్షణ నిర్వహించి ఉత్సవమూర్తియైన రంగనాథుడ్ని తిరిగి ఆలయంలోని యథాస్థానంలోకి చేర్చారు.

### ఏప్రిల్ 1 నుండి
## శ్రీ త్యాగరాజ స్మరణోత్సవాలు

స్థానిక భిక్షాటనా పూర్వక శ్రీ త్యాగరాజ స్మరణోత్సవ సభ ఆధ్వర్యంలో 48వ శ్రీ త్యాగరాజ స్మరణోత్సవాలు ఏప్రిల్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు నెల్లూరులోని టౌన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు స్మరణోత్సవ సభ కమిటీవారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 1వతేదీ సోమవారం ఉదయం 7గంటలకు వేదాయపాళెం త్యాగరాజ నగర్‌లోని శ్రీ త్యాగరాజ మందిరం నుండి శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్సమేత శ్రీత్యాగరాజ ఉత్సవ విగ్రహాలను, శ్రీ త్యాగరాజస్వామి వారి పటమును ఊరేగింపుగా టౌనుహాలుకు తీసుకువచ్చి శ్రీ స్వామివార్ల ప్రతిష్ఠ, కలశ స్థాపన, పూజాది కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు విచ్చేసి సంగీత కచ్చేరీలు, గాత్ర కచ్చేరీలు, హరికథలు తదితర కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం గావించాలని కోరారు.

PDF Compressor Free Version



## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఖర్చులు బాగా పెరుగుతాయి. ఆదాయం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో అవకాశాలు తగ్గగలవు. కుటుంబసభ్యుల అనారోగ్య వార్తలు, కొంత ఆందోళన ఉంటాయి. అనుకున్న పనులు నిదానంగా జరుగుతు టెన్షన్ కలిగిస్తాయి. కుటుంబ సౌఖ్యం బాగుండినా మానసిక అశాంతి ఉంటుంది. శుభకార్యాలు వాయిదా పడగలవు.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

వృత్తిపరంగా శ్రమ ఉండి పనిభారం పెరుగుతుంది. వ్యాపార విస్తరణ, ఆర్థికావకాశాలు లభించగలవు. ఆదాయం పెరుగుతుంది. ప్రమాదంలేకపోయినా ఆరోగ్య విషయంలో ఆందోళన ఉంటుంది. అయితే ఇంటా బయట పనులు సమర్ధవంతంగా జరుపుకొనిపోతారు. స్థిరాస్తులు, షేర్లపై ఆదాయం ఉంటుంది. ప్రభుత్వం నుండి రావలసిన బాకీలు అనుమతులు పొందుతారు.

## మిథునం

మృగశిర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

బిడ్డల అనారోగ్య బాధలు, వైద్యఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. విదేశ ప్రయాణాలు నిర్ణయం కాగలవు. పారిశ్రామికరంగాల వారికి వ్యాపారవర్గాలకు అభివృద్ధి ఆదాయం పెరగడం ఉంటుంది. బంధువర్గాల నుండి శుభవార్తలు వింటారు. ఉద్యోగులకు అధికారుల అండదండలు, విధి నిర్వహణ సామర్థ్యం బాగుంటుంది. కాని పబ్లిక్‌తోనూ, వర్కర్లతోనూ జాగ్రత్తపడండి.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ఆర్థిక వ్యవహారాలలో జాగ్రత్తపడండి. వృత్తిపరంగా గుర్తింపు గౌరవాలుంటాయి. వ్యాపారపరంగా అవకాశాలు చేజారిపోవచ్చును. బంధువర్గంతో వివాదాలు రాకుండా చూచుకొనండి. శాస్త్ర సాంకేతిక క్రీడా కళా రంగాల వారికి కొత్త ప్రాజెక్టులు అవకాశాలు దొరకగలవు. కోర్టు కేసులు వాయిదాపడగలవు. స్థిరాస్తులు షేర్లమీద ఆదాయముంటుంది.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఆశించినంత ఆదాయముండదు. వ్యాపారవర్గాలకు పెట్టుబడి అవకాశాలు వ్యాపార భాగస్వామ్యాలకు ఆహ్వానాలు అందుతాయి. వృత్తిపరంగా సంతృప్తి ఉంటుంది. వ్యాపార పారిశ్రామిక వర్గాలకు ఉద్యోగులకు ప్రభుత్వ దాడులు, అధికారుల వల్ల ఇబ్బందులుండవచ్చును. శాస్త్ర సాంకేతిక రంగాల వారికి క్రొత్త అవకాశాలు లభిస్తాయి. బంధుముఖ్యులకు అనారోగ్య బాధలుంటాయి.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

చిన్న పొరపాట్ల వలన జరుగవలసిన పనులకు ఆటంకాలు కల్పించుకొంటారు. పరిశ్రమల యజమానులు, వృత్తి జీవనం కలవారికి అవకాశాలు బాగుండి ఆర్థికముగా ఎదుగుదల ఉంటుంది. వ్యాపారవర్గాలకు ఆదాయం కొంత మెరుగుగా ఉన్నను అసంతృప్తి ఉంటుంది. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. స్థిరాస్తులు, షేర్లు మీద లాభాలుంటాయి.

# రాశి - మీ వాసి



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

తేది. 29.3.2013 నుండి
తేది. 04.4.2013 వరకు

ఈవారం మేషంలో కేతువు, వృషభంలో గురువు. కన్యతులవృశ్చికధనుస్సులో చంద్రుడు, తులలో శనిరాహువులు. కుంభంలో బుధుడు, మీనంలో రవికుడశుక్రలు సంచరిస్తారు.

### పంచాంగము :

శుక్ర మౌఢ్యమి జరుగుచున్నది.
ముహూర్తములు లేవు

### ఫాల్గుణమాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 29 | శుక్ర | విదియ | ప॥ గం.12.37వ॥ |
| తేది. 30 | శని | తదియ | ఉ॥ గం.10.58వ॥ |
| తేది. 31 | ఆది | చతుర్థి | ఉ॥ గం.8.54వ॥ |
| తేది. 01 | సోమ | పంచమి | ఉ॥గం.6.36వ॥ |
| | పిదప | షష్ఠి | రా॥ గం.4.12వ॥ |
| తేది. 02 | మంగళ | సప్తమి | రా॥ గం. 1.47వ॥ |
| తేది. 03 | బుధ | అష్టమి | రా॥ గం.11.23వ॥ |
| తేది. 04 | గురు | నవమి | రా॥ గం.9.13వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

పనులందు శ్రమ చికాకులుంటాయి. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా సాగి ఆదాయం సామాన్యం. అవసరాలకు ఋణాలు చేయడం, మూలధనం ఖర్చు పెట్టడం ఉంటుంది. బిడ్డల ఆరోగ్య విద్యా విషయాలందు ఆందోళన ఉంటుంది. ఇంటి వ్యవహారాలలో కుటుంబ సభ్యులతో ఇబ్బందులు కలుగవచ్చును. ఉదరకోశ, శ్వాసకోశ బాధలుంటాయి. వస్త్ర, వాహన రిపేర్లుంటాయి.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయినా మంచి అవకాశాలు ఆర్థికంగా దొరకలేదని అసంతృప్తి ఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. పలుకుబడితో అనుకున్న పనులు సాగించుకొంటారు. పన్నులు చెల్లింపులు సక్రమంగా జరుపుతారు. దైవసేవా కార్యక్రమాలకు సహకారం అందించగలరు. పరీక్షలలో ప్రతిభ ప్రదర్శిస్తారు.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

పనులందు అనుకూలత, అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకొనడం జరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో స్వల్ప అభివృద్ధి ఆదాయం ఉంటుంది. స్థిరాస్తుల పనులు వాయిదాపడతాయి. ఉద్యోగ బాధ్యతలలో మార్పులు, పనిభారం ఎక్కువగా ఉంటుంది. కోర్టుకేసులు ఊరట కలిగిస్తాయి. రావలసిన బాకీలు లభించడం, చెల్లింపులు సకాలంలో జరుగుతుంది.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆర్థికంగా బలపడి వృత్తి వ్యాపారాలలో అవకాశాలు దొరకడం అభివృద్ధి ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. ప్రజలతో, ప్రభుత్వంతో పలుకుబడి బాగుంటుంది. అనుకున్న పనులు ఏదో ఒక విధంగా సాధిస్తారు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు రుణాలు లభించగలవు. స్థిరాస్తులపై, షేర్లయందు రాబడి ఉంటుంది. సౌమ్యంగా శాంతంగా ఇతరులతో వ్యవహరించండి.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

మంచి అవగాహనతో కార్యప్రణాళికతో పనులు జరుపుతారు. వ్యాపార విస్తరణ పెట్టుబడి అవకాశాలు బాగుంటాయి. వృత్తిపరంగా ప్రాచుర్యం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. కటువుగా ప్రవర్తించి తగాదాలు తెచ్చుకొనే స్థితి ఉన్నది. స్థిరాస్తులు షేర్లపై ఆదాయం ఉంటుంది. కోర్టు కేసులందు అనుకూలత, నిర్మాణాలకు వ్యాపారులకు బ్యాంకు రుణాలు పొందడం జరుగుతుంది.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

వృత్తి వ్యాపారాలలో ఆర్థికావకాశాలు అందినట్లే అంది చేజారిపోవచ్చును. ఆశించిన ఆదాయం ఉండదు. ఖర్చు పెరిగి డబ్బుకు ఇబ్బంది ఉంటుంది. బంధువర్గంతో విభేదాలు బయటపడగలవు. ఆరోగ్యపరంగా ఇబ్బంది పడతారు. పనులు ఆటంకాలతో నెమ్మదిగా సాగుతాయి. ఉద్యోగులకు అధికారుల వల్ల ప్రశంసలుంటాయి మరియు క్రొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

## కోన ఆదాయం 25లక్షలు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల నృశింహస్వామి ఆలయంలో శ్రీ స్వామి వారి హుండీ ఆదాయం 25లక్షల 61వేలు వచ్చిందని దేవాదాయ ధర్మదాయశాఖ సహాయ కమీషనర్ వేగూరు రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. మూడునెలల్లో శ్రీ స్వామివారు, ఆదిలక్ష్మి అమ్మవారు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో హుండీల ద్వారా ఈ ఆదాయం లభిందన్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 171.500 మి.గ్రా బంగారం, కేజీ 60 గ్రాముల వెండి, నిత్యాన్నదానం పథకం ద్వారా 37వేలు రాబడి వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీనివాసరావు, మాజీ ఛైర్మెన్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌లో అవస్థలు ఎన్నో...



ఆధార్ కార్డుల జారీ విషయంలో అధికారులు చెప్పే మాటలకు పొంతన లేకుండా ఉండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చేసిన ప్రకటనలు కాగితాలకు పరిమితమవుతున్నాయి. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందదానికి ఆధార్‌కార్డు కీలకంగా మారడంతో ప్రజలు పలుసమస్యలు ఎదుర్కొంటున్నారు. నెల్లూరులో ఆధార్ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నగరంలోని 50డివిజన్లలో ఆధార్ కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కాని ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారు. రకరకాల కారణాలతో ఆధార్‌కేంద్రాలను కేవలం 19సెంటర్లకే పరిమితం చేసారు. ఆధార్ దరఖాస్తులను ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నేరుగా ఇళ్ళకే వెళ్ళి పంపిణీ చేసే బాధ్యతను పొదుపు మహిళలకు అప్పగించారు. కాని ఏప్రాంతంలోనూ ఇళ్ళకు వెళ్ళి దరఖాస్తులు అందజేస్తున్న పరిస్థితి మాత్రం కాన రావడంలేదు. దరఖాస్తుల కోసం ఆధార్ కేంద్రాల వద్దకుపోతే మీ ప్రాంతం మా పరిధి కాదంటున్నారు. నిబంధనలమేరకు ఏ ప్రాంతం వారినుంచైనా దరఖాస్తు స్వీకరించి వివరాలు నమోదు చేసుకోవాలి. నిర్వాహకులు మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ఆధార్‌కేంద్రాల్లో ప్రజల వివరాలు కంప్యూటరీకరణ, ఫోటోలు తీసే బాధ్యతను మరలా టెక్స్‌మార్ట్ ఏజెన్సీకి అప్పగించారు. గతంలో కూడా ఈ ఏజెన్సీ ఆ కాంట్రాక్టును దక్కించుకుంది. అప్పట్లో టెక్స్‌మార్ట్ ఏజెన్సీపై పలు విమర్శలు వచ్చాయి. వివరాల నమోదుపై అవగాహన లేని సిబ్బందిని నియమించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల్లోని అపోహలు తొలగించి ప్రతి ఒక్కరు ఆధార్ పొందే విధంగా సరైన చర్యలు తీసుకోవాల్సివుంది.

## బాంబు కలకలం

పార్క్‌చేసిన ఇండికా కారులో బాంబు ఉండవచ్చనే అనుమానంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఈ ఉందంతం పోలీసులను పరుగులు పెట్టించి కలకలం రేపిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నెల్లూరు కస్తూరిభా కళాక్షేత్రం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు సిమెంట్ కలర్ ఇండికా కారును పార్కుచేసి వెళ్ళిపోయారు. ఉదయం నుంచి కారు అక్కడే వుంది దీంతో కారులో బాంబులు ఉండవచ్చునేమో ననే అనుమానంతో నాల్గవ నగర పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో బాంబు స్క్వాడ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని కారును పరిశీలించి బాంబులు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.


## పెళ్లి సంబంధాలు

### వధువు కావలెను

1. 1982 నవంబరు 10 జననం. ఎత్తు 6'1". చదువు బి.టెక్. ఉద్యోగం సి.టి.యస్(చెన్నై). ప్రాజెక్టులీడరు. ప్రస్తుతం కాలిఫోర్నియా(అమెరికా)లో ఉద్యోగం. జీతం నెలకు 2,40,000/-. ఆస్తి విలువ 1కోటి. ఉన్నతమైనరెడ్డి వ్యవసాయకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1983 డిసెంబరు 3 జననం. ఎత్తు 5'7". చదువు బి.ఇ(మెకానికల్)యం.బి.ఎ(ఇంటర్నేషనల్ బిజినెస్, ఫైనాన్స్ కాలిఫోర్నియా(అమెరికా). స్వస్థలం తూర్పుగోదావరిజిల్లా. ఆస్తివిలువ 9కోట్లు. ప్రస్తుతం ఇండియాలెండ్ అబ్రాడ్‌లో వ్యాపారం. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం.
3. 1983 ఏప్రిల్ 4 జననం. ఎత్తు 5'10". చదువు బి.టెక్, యం.యస్.సి(లండన్). ఉద్యోగం టావెలెండ్ లైలే.లండన్. జీతం 50,00(యూరో)సం॥నకు. ఆస్తివిలువ 21/2 కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం.
4. 1976 ఏప్రిల్ 13 జననం. ఎత్తు 6". చదువు బి.పి.టి. మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్అండ్ ఎడిటర్. ప్రస్తుతం కార్పొరేట్ హాస్పిటల్ ఉద్యోగం. జీతం 60వేలు, ఆస్తివిలువ 5కోట్లు, స్వస్థలం నెల్లూరుజిల్లా, ఉన్నతమైనరెడ్డి రైతుకుటుంబం.
5. 1981 జూన్ 10 జననం. ఎత్తు 5'8". చదువు యం.బి.బి.యస్. రెసిడెన్సీ డాక్టర్. గ్రీన్‌కార్డ్ హోల్డర్. స్వస్థలం కర్నూలుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివిలువ 4కోట్లు.

### వరుడు కావలెను

6. 1986 ఆగష్టు 2 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉన్నతమైనరెడ్డి రాజకీయకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా ఆస్తివాటా 2 కోట్లు.
7. 1986 జూలై 16 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్. ఉన్నతమైన మధ్యతరగతి రెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివాటా 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం ప్రకాశంజిల్లా.
8. 1984 అక్టోబరు 1 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్(ఇ.సి.ఇ). ప్రస్తుతనివాసం బెంగుళూరు. స్వస్థలం చిత్తూరుజిల్లా. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివాటా 2కోట్లు.
9. 1988 మే 22 జననం. ఎత్తు5'5". చదువు బి.టెక్. ఉద్యోగం టి.సి.యస్. జీతం నెలకు 30,000/-. ఆస్తివాటా 1కోటి ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం కర్నూలుజిల్లా.
10. 1976 జనవరి 29 జననం. ఎత్తు 5'5". చదువు బి.కాం. ఉద్యోగం ప్రైవేట్ జాబ్. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు.


వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413. పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్. నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక. ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version






# ఉగాదికి 'షాడో'



విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ సినిమా 'షాడో' ఏప్రిల్ 11న ఉగాది కానుకగా తెలుగు తెరమీదకు రాబోతుంది. ప్రస్తుతం పోస్టు ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో వెంకటేష్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు.

# 'చండీ'మణి

ప్రియమణికి 'గోలీమార్' వంటి సినిమా తప్పితే తెలుగులో చెప్పుకో దగ్గ బ్రేకులు లేవు. అందుకే ఆమెకు తెలుగులో కూడా ఆఫర్లు బాగా తగ్గిపోయాయి. ఆమె నటించిన తెలుగు సినిమాలు ఎప్పుడు వస్తున్నాయో ఎప్పుడు పోతున్నాయో కూడా ప్రేక్షకులకు తెలియడంలేదు. తెలుగులో మరో రెండు హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాలలో ఆమె నటిస్తుంది. వాటిలో ఒకటి ప్రేమ్ ఆర్యన్ డైరెక్ట్ చేస్తున్న 'అంగుళిక' కాగా మరొకటి సముద్ర డైరెక్ట్ చేస్తున్న 'చండీ'. 'చండీ' సినిమాతో ప్రియమణి మరో విజయశాంతి కాబోతుంది.



# నరేష్‌ను వరించిన లక్ష్మి



తమిళ హీరో శరత్‌కుమార్ వరలక్ష్మి తొలి సారిగా తెలుగు సినిమాకు పచ్చజెండా ఊపారు. అల్లరి నరేష్ హీరోగా అనిల్‌సుంకర దర్శకత్వంలో వస్తున్న ఓ రొమాంటిక్ ఎంటర్‌టైన్ మూవీలో వరలక్ష్మి హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ సినిమాను మేలో ప్రారంభించనున్నారు.

# ఒకేరోజు ఐదు ప్రపోజల్స్

బ్రహ్మకైనా రిమ్మతెగులు తప్పదంటారు. పాలరాతి శిల్పంలో వుండే తమన్నా అందానికి పిచ్చివాళ్లైన ఐదుగురు అసిస్టెంట్ డైరెక్టర్స్ ఒకేరోజు తమన్నా వద్దకు వచ్చి నన్ను పెళ్లి చేసుకుంటావా అని ప్రపోజ్ చేసారంట. ఐతే ఇదంతా బాలీవుడ్ సినిమా 'హిమ్మత్‌వాలా' షూటింగ్ సమయంలో తమన్నాను ఆటపట్టించడానికి దర్శకుడు సాజిద్‌ఖాన్ ఈ ప్రపోజల్ నాటకం సృష్టించారు.



# గూడూరు డివిజన్ వార్తలు

## 'హరిత వికాసం' ప్రారంభం



హరిత వికాసాన్ని ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ నివాస్

గూడూరు రైల్వేస్టేషన్ ప్రధాన గేటు వద్ద కనుమూరు హరిశ్చంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాదాపు 1.50లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన హరిత వికాసాన్ని ఆదివారం గూడూరు సబ్‌కలెక్టర్ జె.నివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ గూడూరులో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి కోనేరును మరమ్మత్తులు చేస్తామని, దీనిపై ఉన్న ఆక్రమణల తొలగింపు అనంతరం అక్కడ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. జంక్షన్ కేంద్రమైన గూడూరుకు వివిధ ప్రాంతాల నుండి అనేకమంది వ్యక్తులు వస్తుంటారని, ప్రస్తుతం ఉన్న హరితవికాసం ప్రాంతంలో చెత్తకుండీ దర్శనమిస్తుండేదని, దీనిని దృష్టిలో ఉంచుకొని దాత ఇక్కడ హరిత వికాసం ఏర్పాటుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. అదే విధంగా ఇక్కడ చెత్త వేయకుండా పరిశుభ్రత పట్టణంగా గూడూరు ఉండేందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ జి.సి.సుశీలమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో దాత కనుమూరు హరిశ్చంద్రారెడ్డి, కె.మునిగిరిష్, శనగల వెంకట్రావు, తూపిలి నాగేశ్వరరావు, బి.శ్రీకాంత్‌రెడ్డి, సి.అనిల్ కుమార్, మున్సిపల్ డి.ఇ.సీతారామారావు, ఎ.ఇ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో రోటరీ మోక్షధామం



సమావేశంలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్‌సభ్యులు

గూడూరు రెండోవ పట్టణ పరిధిలో వున్న హిందూ స్మశాన వాటిక మోక్షధామంను కోటి రూపాయల వ్యయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు, దీని నిర్మాణానికి దాతలు సహకరించాలని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.మెహర్మణి, కృష్ణయ్యలు కోరారు. సోమవారం శ్మశానవాటికలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండో పట్టణంలో ఉన్న ఈ శ్మశాన వాటిక ముళ్ళ పొదలతో నిండి శవదహనాలకు, కర్మకత్రువులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని, కోటి రూపాయల వ్యయంతో రోటరీక్లబ్ ప్రాజెక్టు చేపట్టిందని, దీనికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కె.మునిగిరిష్, మయూరిశ్యామ్, బి.సురేంద్రరెడ్డి, డాక్టర్ సి.ఆర్.రెడ్డి, దశరథరామిరెడ్డి, వి.గోపాల్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో వై.యస్‌కు గుడి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎల్లసిరి గోపాల్‌రెడ్డి

ప్రతి పేదవాడి గుండెలోను గూడు కట్టుకొన్న దివంగతనేత వైఎస్సార్ అని, సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా చేశారని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్య నిర్వాహక మండలి సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి అన్నారు. గూడూరు మండలం విందూరులో టీడీపీ, కాంగ్రెస్‌కు చెందిన 100కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో బొమ్మిరెడ్డి మధురెడ్డి ఆధ్వర్యంలో చేరగా వీరికి ఎల్లసిరి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మోడు బారిన కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ ఊపిరి పోశారన్నారు. అటువంటి మహానేత కుటుంబంపైనే కాంగ్రెస్‌పార్టీ కక్ష సాధింపులకు పాల్పడుతూ ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డిని జైలులో ఉంచిందన్నారు. వీటన్నింటిని గమనిస్తున్న ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త పాశం సునీల్‌కుమార్, రూరల్ మండల కన్వీనర్ మల్లు విజయ కుమార్‌రెడ్డి, గూడూరు రాజేశ్వరరెడ్డి, నాశిన నాగులు, మెట్టు రాధాకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, గురునాథం, శ్రీనివాసులు, హరిబాబు, మల్లిగాడ్, అనిల్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం...


# సంఘటిత పోరాటం



బిఎస్ఎన్ఎల్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సంపత్‌రావు

కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అనేక పోరాటాలు సాగించిందని ఆ సంఘ ఆంధ్రా సర్కిల్ కార్యదర్శి జె.సంపత్‌రావు అన్నారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల యూనియన్ 6వ గుర్తింపు ఎన్నికలు ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో 24వ తేదీ గూడూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఆవరణంలో సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్‌రావు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఐదు గుర్తింపు ఎన్నికల్లో జాతీయ నాయకులు మునిబోస్, నంబూద్రి నాయకత్వంలో నాలుగుసార్లు గెలిచి దేశంలో బిఎస్ఎన్ఎల్, నాన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుల ప్రయోజనాలను కాపాడి, అందరికీ మెరుగైన వేతనాలు కల్పించి, ఎఆర్ఎస్‌ను వ్యతిరేకించారన్నారు. రాబోవు ఎన్నికల్లో సెల్‌ఫోన్ గుర్తుకే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సర్కిల్ కార్యదర్శి తారానాథ్, వీరాస్వామి, వి.మస్తానయ్య, అరవ పార్వతయ్య, కె.గంగయ్య, పి.సిద్ధయ్య పాల్గొని ప్రసంగించగా కార్యక్రమంలో గూడూరు, కోట, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి సభ్యులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతర



చిల్లకూరు మండలం తూర్పు కనుపూరులో ఏప్రిల్ 2వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు శ్రీ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ కార్య నిర్వహణాధికారి ఆవుల వెంకటేశ్వర్లు "లాయర్"కు తెలిపారు. 2వ తేదీ శ్రీ పోలేరమ్మ వారి నిలుపు, 3వ తేదీ శ్రీ గురునాథస్వామి అంకమ్మ దేవతల గ్రామ ఉత్సవం, గొల్లల వేడుక, 4వ తేదీ పగలు శ్రీ గురునాథస్వామి గ్రామ ఉత్సవం, రాత్రి అమ్మణ్ణి ఉయ్యాలసేవ, 5వ తేదీ శ్రీ పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవం జరుగుతాయని, ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు.

PDF Compressor Free Version



# "రత్నం" రోలర్ స్కేటింగ్ పోటీలు


రోలర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

క్రీడల్లో పాల్గొనడం వల్ల చురుకుదనం, దేహ దారుఢ్యం మానసిక వికాసం కలుగుతాయని, విద్యార్థులు తమకిష్టమైన ఆటలు ఆడుతూ వాటిలో కూడా ఉన్నతస్థితికి చేరుకోవాలని డాక్టర్ కిషోర్స్ రత్నం జన్‌నెక్ట్స్ స్కూల్స్ జి.యం.రామ్మూర్తినాయుడు పేర్కొన్నారు. ఈనెల 26న నెల్లూరు దర్గామిట్ట సరస్వతి నగర్‌లోని రత్నంస్కూల్స్(రేస్) ఇండోర్ స్టేడియంలో రోలర్‌స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలో డాక్టర్ కిషోర్స్ రత్నం ఇంటర్నేషనల్ స్కూల్, సివి రామన్ డాక్టర్ కిషోర్స్ రత్నం గ్లోబల్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొనగా సీనియర్ మేనేజ్ రాజేష్‌బాబు, కోచ్ ప్రసాద్, ప్రిన్సిపాల్స్ రేవతి, తుహినాలు పర్యవేక్షించారు.

# వైయస్సార్ సువర్ణయుగం జగన్‌కే సాధ్యం

**- కాకాణి గోవర్థన్‌రెడ్డి**


కాకాణికి మంగళహారతులు పడుతున్న ప్రజలు

గడపగడపకూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదంతో సాగుతున్న దీవెన యాత్రలో ఈనెల 26న మాచర్లవారి పాళెం పంచాయితీలో వైయస్సార్‌సీపీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్థన్‌రెడ్డి పర్యటించారు. గణపతినగర్‌లో ఆయన మాట్లాడుతూ లాటరీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి కుర్చీని కాపాడుకునే ప్రయత్నమే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో దివంగత మహానేత వైయస్సార్ అందించిన సువర్ణయుగ పాలన మళ్ళీ రావాలంటే అది ఒక్క జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే ప్రజలందరూ అండగా నిలవాలని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. తొమ్మిదేళ్ళు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పాదయాత్రలు చేస్తూ వరాలు కురిపిస్తుండడం విడ్డూరంగా వుందన్నారు. ఆయన చెప్పే కల్లబొల్లి కబుర్లు వినేస్థితిలో ప్రజలులేరని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకే జగన్‌ను సిబిఐ సాయంతో జైలుపాలు చేశారని అధికార ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజాకోర్టులో జగన్మోహన్‌రెడ్డిదే తుది విజయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ టంగుటూరు పద్మనాభరెడ్డి, నాయకులు టంగుటూరు శ్రీనివాసులురెడ్డి, కావలిరెడ్డి శ్యాంసుందరరెడ్డి, పర్వతరెడ్డి విశ్వనాథరెడ్డి, తిక్కవరపు సనత్‌రెడ్డి, ఏగూరు శ్రీనివాసులు, పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, నాయుడు సుధాకర్‌రెడ్డి, తూపిలి సుధాకర్‌రెడ్డి, వెంకటనరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా వాకర్స్

# ఉచిత మెగా వైద్య శిబిరం



నెల్లూరు పొదలకూరురోడ్డులోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 24న జిల్లా ప్రజావాకర్స్ సంఘ ఆధ్వర్యంలో ఉచిత యోగా వైద్యశిబిరం నిర్వహించబడింది. బి.సి.సంఘం అధ్యక్షులు దేవరాల సుబ్రహ్మణ్యయాదవ్ ప్రారంభించగా డాక్టర్లు యం.మంజులమ్మ, శోభారాణి, కాశయ్య, ప్రకాష్, కృష్ణ, సుమన్, పి.వి.రమణి, జి.వెంకటేశ్వర్లు, సి.లకుమాదేవి, ఆపరేషన్ అసిస్టెంట్ జి.గోపిలు 330మంది రోగులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు జరిపారు. సంఘం అధ్యక్షులు చెలంచర్ల భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి మండవ శ్రీనివాసరావు, కోశాధికారి సుబ్బరాయుడు, గౌరవ సలహాదారులు బిరుదవోలు రామిరెడ్డి, యం.వి.కృష్ణయ్య, సభ్యులు యం.వి.నారాయణరెడ్డి, సత్యనారాయణ, విజయ్ కుమార్‌లు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# పంచాయితీలకు కార్పొరే(ట్)షన్ సేవలు


సమావేశంలో ప్రసంగిస్తున్న కమీషనర్ ఆంజనేయులు

నెల్లూరు నగరపాలక సంస్థలో విలీనమైన 15గ్రామపంచాయితీల్లో నగరపాలక సంస్థ సేవలను ప్రారంభించినట్లు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ టీయస్ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ సమావేశ మందిరంలో విలీనమైన గ్రామపంచాయితీల్లో తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 48.62 చ.కి.మీగా పెరిగిందన్నారు. పంచాయితీలు కలవడంతో 144.76చ.కి.మీగా పెరిగిందన్నారు. ప్రతి పంచాయితీకి నగరపాలక సంస్థ నుంచి ప్రత్యేక సిబ్బందిని నియమించి మంగళవారం నుంచే సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. విలీనమైన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేషన్‌కు ఆదాయం పెంచడంలో భాగంగా లే అవుట్ల అనుమతులు, ఆస్తిపన్నులను సమీక్షించడం జరుగుతుందన్నారు. పంచాయితీ వద్దనున్న వాహనాలు, కార్యాలయాలను స్వాధీనం చేసుకుని నగర పాలక సంస్థ ద్వారా పూర్తిస్థాయిలో సేవలందిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి, హెల్త్ ఆఫీసర్ సుబ్బరాజు ఎం.ఇ. సంపత్‌కుమార్, సిటీప్లానర్ వరప్రసాద్, డిఇఇలు అనిల్‌కుమార్, సుందరరామిరెడ్డి, షరీఫ్, మేనేజర్ గిరిజ, శానిటరి సూపర్‌వైజర్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు రంగడు, జీసెస్

## ముసవ్వీర్ మరో సృష్టి



స్వర్ణంతో సూక్ష్మ రూపాలను సృష్టించడంలో తనకంటూ ప్రత్యేక ఖ్యాతిని సంపాదించుకున్న నెల్లూరుకు చెందిన స్వర్ణకళాకారుడు షేక్ ముసవ్వీర్ మరో రెండు అద్భుత సూక్ష్మరూపాలను సృష్టించారు.

నెల్లూరులో జరుగుతున్న రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శేషపాన్పుపై పవళించివున్న రంగనాథ స్వామి సూక్ష్మరూపాన్ని 2సెంటీమీటర్ల ఎత్తు, 1సెంటీమీటర్ పొడవుతో రూపొందించారు. అలాగే గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని అంగుళం ఎత్తు, అరంగుళం పొడవుతో శిలువ వేయబడిన జీసెస్ సూక్ష్మరూపాన్ని తయారు చేసారు.

ఈ రెండింటికి 350మిల్లీగ్రాముల స్వర్ణం వాడానని, తయారు చేయడానికి రెండురోజులు సమయం పట్టిందని ముసవ్వీర్ తెలిపారు.


# శ్రద్ధాంజలి



జననం : 17.11.1929

మరణం : 13.03.2013

మా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి
మా అభ్యున్నతికి కారకులైన మహోన్నత వ్యక్తి... మా దైవం

**మొలకల మోహన్‌రెడ్డి గారు**

తేది 13.03.2013న స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : మొలకల సుశీలమ్మ

కూతురు - అల్లుడు
డా॥ పి.యశోధర - డా॥ పి.యస్.రెడ్డి
మనుమరాలు - మనుమడు
డా॥ స్ఫూర్తి - డా॥ విజయ్
మునిమనుమలు
లవకుశలు
చెల్లెలు :
మల్లెమాల సౌభాగ్యమ్మ

కుమారుడు:
డా॥ మొలకల పురంధర్
మనుమరాలు:
మధులిక
కుమారుడు - కోడలు
మొలకల రామకృష్ణారెడ్డి - శ్యామల
కుమారుడు:
మొలకల శ్రీనివాసులురెడ్డి

PDF Compressor Free Version



## టీవీ9 కృష్ణమోహన్‌కు
# ఎన్‌టి అవార్డులు



కృష్ణమోహన్‌ను అభినందిస్తున్న కేంద్ర సమాచారశాఖామంత్రి మనీష్ తివారీ

జాతీయస్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రకటించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రెండు న్యూస్ టెలివిజన్స్ అవార్డ్స్ టీవీ9 తిరుపతి రీజినల్ కో-ఆర్డినేటర్ ఎన్.కృష్ణమోహన్‌ను వరించాయి. సోమవారం ఢిల్లీలోని తాజ్‌ప్యాలెస్‌లో ఇండియన్ టెలివిజన్ డాట్ కామ్ నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన కేంద్ర సమాచారశాఖ మంత్రి మనీష్ తివారీ చేతులమీదుగా 'బెస్ట్ ఇన్వెస్టిగేషన్ స్టోరీ అవార్డును, ఢిల్లీ కమీషనర్ నీరజ్‌కుమార్ చేతులమీదుగా బెస్ట్ రిపోర్టర్ అవార్డును అందుకున్నారు. ఎర్రచందనం అక్రమరవాణాపై చిత్తూరు, నెల్లూరు, కడపజిల్లాలలో అటవీప్రాంతాలలో తిరిగి కృష్ణమోహన్ రూపొందించిన కథనానికి బెస్ట్ ఇన్వెస్టిగేషన్ స్టోరీ లభించడం విశేషం. టీవీ9లో ప్రసారమైన ఈ కథనానికి రాష్ట్రంలో పెద్దఎత్తున స్పందన కనిపించింది. రాష్ట్రప్రభుత్వం కూడా అప్పటికప్పుడు స్పందించి ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయవలసిందిగా అన్ని జిల్లాల ఎస్పీలను ఆదేశించడం జరిగింది. ఈ అవార్డుల ఎంపికకు దేశవ్యాప్తంగా అన్ని టెలివిజన్ ఛానల్స్ నుండి వెయ్యి ఎంట్రీలు రాగా, 160మంది న్యాయనిర్ణేతలు ఈ అవార్డుల ఎంపిక ప్రక్రియను నిర్వహించడం విశేషం.

జర్నలిజం పట్ల అంకితభావంతో పనిచేస్తూ రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్న కృష్ణమోహన్‌కు 'లాయర్' అభినందనలు.



## పేరులోనే కాదు...
# పనిలోనూ ఆంజనేయుడే!

తన ఛాంబర్‌లోకి ఎవరొచ్చినా నవ్వుతూ పలకరిస్తాడు... సమస్యను ప్రశాంతంగా వింటాడు... ఆ సమస్యకు వెనువెంటనే పరిష్కారం చూపిస్తాడు. ఒకవేళ ఆ పని కోసం వెళ్ళినవాళ్లు ఆ పని గురించి మరచిపోయినా ఆయనే ఫోన్‌చేసి మీ పని అయ్యిందా లేదా అని వాకబు చేస్తాడు. పని అయితే ఓకే... లేదంటే సంబంధిత సిబ్బందికి ఫోన్ చేసి చెప్తాడు. ఎంతటి పని ఒత్తిడిలో కూడా ఆయన ముఖంలో చిరునవ్వు చెరగదు. నవ్వుతూ తాను పనిచేయడమే కాదు, తన సిబ్బంది చేత కూడా నవ్వుతూనే చేయిస్తుంటాడు. ఆయనే నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ టి.యస్.ఆర్.ఆంజనేయులు.

నెల్లూరు కార్పొరేషన్‌కు ఆంజనేయులు అత్యంత గడ్డు పరిస్థితుల్లో కమీషనర్‌గా వచ్చారు. ఆయన రాకముందు నెల్లూరు మున్సిపాల్టీలో ఓ సాంప్రదాయం వుండేది... ఏ కమీషనర్ వచ్చినా ఇక్కడ ఆరు నెలలకు మించి వుండేవాడు కాదు అని. అంతేకాదు, వివాదాలు లేకుండా వెళ్లిన కమీషనర్లు కూడా లేరు. ఉమాపతి అనే కమీషనర్ అయితే ఏకంగా ఏసిబికే దొరికిపోగా మిగిలిన కమీషనర్లపై అవినీతి ఆరోపణలు లేదా రాజకీయ ఆరోపణలు పెద్దఎత్తున వచ్చాయి.

ఆంజనేయులు వచ్చినప్పుడు కూడా ఈయనదీ నాలుగు నెలల భాగోతమేలే అని అనుకున్నారు. కాని నాలుగేళ్లపాటు ఆయన సమర్థవంతంగా నెట్టుకొచ్చారు. ఆయనకు వయసైపోయి ఈ నెలాఖరులో పదవీ విరమమణ చేస్తున్నాడు గాని, వయసు వుండుంటే మరో నాలుగేళ్లు ఇక్కడే వున్నా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. ఎందుకంటే పనిలోనే కాదు, పదిమందిని మెప్పించడంలో కూడా ఆయన టాలెంట్ అటువంటిది. పారిశుధ్య కార్మికులకు సక్రమంగా జీతాలివ్వలేని స్థితిలో వున్న నెల్లూరు నగరపాలక సంస్థను గాడిలో పెట్టింది ఆంజనేయులే! నగరపాలకసంస్థకు ఆదాయ మార్గాలన్నింటిని ఆయన అన్వేషించారు. ఆస్థి పన్నులు, కొళాయిపన్నులు, ఇతరత్రా పన్నులను స్పెషల్ డ్రైవ్‌లు పెట్టి వసూలు చేయించారు. అన్ని రాజకీయపార్టీల వారితో సమయోచితంగా వ్యవహరిస్తూనే నగరపాలక సంస్థలో రాజకీయ జోక్యాన్ని చాలావరకు నియంత్రించారు. ఆనం విధేయుడిగా కొంత ముద్ర వున్నప్పటికీ, ఆనం రాజకీయ ప్రత్యర్థులు సైతం తనను వేలెత్తి చూపలేనంతగా ఆంజనేయులు పనితనం కనపరిచారు.

ఆయన హయాంలోనే నగరపాలక సంస్థ ద్వారా నగరంలోని ఎన్నో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లు వంటి అభివృద్ధి పనులు జరిగాయి. అన్యాక్రాంతమవుతున్న నగరపాలక సంస్థ ఆస్తులను కాపాడడానికి ఆయన ప్రత్యేకకృషి చేసారు. వర్షాకాలంలో నెల్లూరులోని అండర్‌బ్రిడ్జిలలో నీళ్లు నిలిచి ట్రాఫిక్ స్థంభించడం జరిగేది. కాని గత వర్షాకాలంలో ఆయన ముందు జాగ్రత్తగా చేపట్టిన చర్యలవల్ల ఆ సమస్య తలెత్తలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నగరపాలక సంస్థకు రావాల్సిన నిధుల కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన కృషి చేసారు.

ఆంజనేయులు నెల్లూరు నగరపాలక సంస్థలో నాలుగేళ్లపాటు పనిచేసారు. నెల్లూరువాసులతో ఆయనకు స్నేహమే కాదు, తన కుమార్తెను నెల్లూరులోనే ఇచ్చి పెళ్ళి చేయడం ద్వారా బంధుత్వం కూడా ఏర్పడింది. సొంత వూరు ప్రకాశంజిల్లాలో వున్నప్పటికీ మన నెల్లూరీయుడిగానే ఆయన కలిసిపోయాడు. ఈ నెల 31తో ఆయన ఉద్యోగ ప్రస్థానం ముగుస్తుంది. కాని మనకు మాత్రం ఆయన కమీషనర్ ఆంజనేయులుగానే గుర్తుండిపోతాడు.






Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.